# విశ్వవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

7th ANNIVERSARY CELEBRATIONS



DOWNLOAD APP

విశ్వవాయిస్

DOWNLOAD

విశ్వంవాయిస్ మొబైల్ యాప్

ముఖ్య విశేషాలు:

* దేశంలోని 26 ప్రముఖ పట్టణాల వార్తా విశేషాలు
* జ్యోతిష్య సంబంధ వివరాలు మరియు షాపింగ్
* బ్రేకింగ్ న్యూస్ అలర్ట్
* వార్తలు, బిజినెస్, సినిమాలు, క్రీడలు, లైఫ్ స్టైల్,
* ఇ-మెయిల్ , ట్విట్టర్, ఫేస్ బుక్ ద్వారా షేర్ చేసుకునే సౌకర్యం

www.viswamvoice.com/download



SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 07 సంచిక : 306 అమలాపురం ఎడిటర్ :కె. సునీల్‌కుమార్ మంగళవారం 25 జూన్ 2024 పేజీల : 12 వెల : 2/-


## ఇంటింటికీ పెన్షన్లపై కసరత్తు



- రూ.7000 పెన్షన్ పై క్లారిటీ!
- ఏపీలో ఇంటింటికీ పింఛన్లు ఉన్నట్టా..లేనట్టా...?
- వైఎస్సార్ కాదు ఎన్టీఆర్
- ఏపీ క్యాబినెట్ కీలక నిర్ణయాలివే!



ఏపీలో నూతన ప్రభుత్వం కొలువుదీరిన అనంతరం మొట్టమొదటి మంత్రివర్గ సమావేశం ఈ రోజు జరిగింది. ఏపీ సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన ఈ మంత్రివర్గ సమావేశం సుమారు మూడున్నర గంటల పాటు కొనసాగింది. ఈ భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఇందులో భాగంగా చంద్రబాబు సీఎంగా బాధ్యతలు తీసుకున్న అనంతరం చేసిన ఐదు సంతకాలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్**

చంద్రబాబు అధ్యక్షతన జరిగిన ఏపీ మంత్రివర్గం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఇందులో భాగంగా చంద్రబాబు చేసిన ఐదు సంతకాలకూ ఆమోదం తెలపింది. ఇందులో భాగంగా... ప్రధానంగా సీఎంగా చంద్రబాబు తొలిసంతకం, మంత్రిగా లోకేష్ తొలిసంతకం చేసిన మెగా డీఎస్సీ అంశంపై కీలక నిర్ణయం తీసుకున్నారు. 16,347 పోస్టుల భర్తీకి ఆమోదం తెలిపారు. ఈ మేరకు డీఎస్సీ నిర్వహణకు సంబంధించిన షెడ్యూల్ ను అధికారులు క్యాబినెట్ ముందు ఉంచారు. ఇందులో భాగంగా జూలై 1 నుంచి ఈ ప్రక్రియ ప్రారంభమై డిసెంబర్ 10లోపు ప్రకటించిన అన్ని పోస్టులనూ భర్తీ చేసేలా ప్రణాళికలు రూపొందించారు. ఇదే సమయంలో... ల్యాండ్ టైటిలింగ్ చట్టం రద్దు, ఏప్రిల్ నెల నుంచే పెన్షన్ రూ.4000 కు పెంపు నిర్ణయానికీ ఆమోదం తెలిపారు. దీని కింద ఇచ్చే మొత్తాన్ని జూలై ఒకటో తేదీ నుంచి ఇంటివద్దే అందజేయాలని నిర్ణయం తీసుకున్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు గత మూడు నెలలు కలిపి జూలైలో రూ.7000 పెన్షన్ ఇవ్వనున్నారు. ఆగస్టు నుంచి యథావిధిగా నాలుగు వేల రూపాయలు ఇవ్వనున్నారు! అదేవిధంగా... అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ, నైపుణ్య గణన అంశాలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఇదే క్రమంలో డాక్టర్ వైఎస్సార్ వైద్య ఆరోగ్య వర్సిటీకి ఎన్టీఆర్ పేరును పునరుద్ధరించాలని... ఇకపై "ఎన్టీఆర్ వైద్య ఆరోగ్య వర్సిటీ"గానే ఉండాలని కేబినెట్ నిర్ణయించింది. ఇదే సమయంలో... ఏపీలో ప్రధాన సమస్యల్లో ఒకటిగా ఉన్న గంజాయి నివారణకు హోంమంత్రి అనిత సారథ్యంలో మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఇదే సమయంలో ప్రధానంగా... 6 శాఖలపై శ్వేతపత్రాలు విడుదల చేయాలని క్యాబినెట్ లో నిర్ణయం తీసుకున్నారు. ఇందులో భాగంగా... అమరావతి, పోలవరం, మద్యం, విద్యుత్, పర్యావరణం, ఆర్థిక పరిస్థితి, శాంతి భద్రతలు **మిగతా 2లో..**

## బీజేపీ లోక్ సభా పక్ష నేతగా నరేంద్ర మోదీ!



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :** దేశంలో స్వాతంత్ర్యం తర్వాత మొదటి ఎన్నికల (1952)ను మినహాయిస్తే.. ఇటీవలి ఎన్నికలు అత్యంత సుదీర్ఘంగా సాగాయి. మార్చి 16న షెడ్యూల్ విడుదలైతే జూన్ 4న ఫలితాలు వచ్చాయి. 80 రోజులకు పైగా ప్రక్రియ జరిగింది. ఇక కొత్త ప్రభుత్వం మూడోసార నరేంద్ర మోదీ నాయకత్వంలోనే ఏర్పడింది. జాతీయ ప్రజాస్వామ్య కూటమి (ఎన్డీఏ) పక్ష నేతగా మోదీని ఎన్నుకోవడం.. ప్రభుత్వ **మిగతా 2లో..**

## వైసీపీ మాజీ ఎమ్మెల్యే ఆత్మహత్యాయత్నం!



**విశాఖపట్నం, విశ్వంవాయిస్ న్యూస్**

నిజం చెప్పులేసుకునేలోపు అబద్ధం ఊరంతా చుట్టి వచ్చేస్తుందని అంటుంటారు! ప్రస్తుతం సోషల్ మీడియా వాడకం విపరీతంగా పెరిగిపోవడంతో పాటు... కొన్ని మీడియా సంస్థలు సైతం అంతకంటే దారుణంగా గాసిప్స్ ని ప్రచారం చేస్తున్న నేపథ్యంలో... ఊహాగానాలు, ప్రచారాలు హల్ చల్ చేస్తుంటాయి. తాజాగా వైసీపీ మాజీ ఎమ్మెల్యే విషయంలో అదే జరిగిందని అంటున్నారు! అవును... ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ అత్యంత ఘోర పరాజయం చెందిన సంగతి తెలిసిందే. ఇందులో **మిగతా 2లో..**

## బీజేపీ వైపు.. మిథున్ చూపు!



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్**

ఏపీలో సార్వత్రిక ఎన్నికల ఫలితాల అనంతరం సరికొత్త పరిణామాలు చోటు చేసుకుంటున్న సంగతి తెలిసిందే. ప్రధానంగా ఘోర ఓటమి అనంతరం ఉన్న ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలకు జగన్ కీలక సూచనలు చేశారు. ఇందులో భాగంగా.. ప్రలోభాలకు లొంగొద్దని, కేసులకు భయపడొద్దని తెలిపారు. ఈ నేపథ్యలో ఎంపీ మిథున్ రెడ్డి బీజేపీలో **మిగతా 2లో..**


## లోకేష్ అడుగులు ఈజీకాదు ?



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఐటీ శాఖ అనేది.. భావోద్రే కాలు.. సంబంధించినది కాదు., ఇక్కడ ఎలాంటి నిర్ణయం తీసుకున్నా.. ఎవరూ హర్ట్ కారు. యువ మంత్రి నారా లోకేష్ కు ముందు నుయ్యి.. వెనుక గొయ్యి.. అన్నట్టుగా పరిస్థితి ఉందా? ఆయన ఎలాంటి నిర్ణయాలు తీసుకున్నా ఇబ్బందులు తప్పవా? అంటే.. ఔననే అంటున్నారు పరిశీలకులు. ప్రస్తుతం నారా లోకేష్ రెండు కీలకమైన శాఖలకు మంత్రిగా ఉన్నారు. ఐటీ శాఖపై ఎలాంటి నిర్ణయం తీసుకున్నా.. ఇబ్బందులు రావు. పైగా మెప్పులే ఉంటాయి. కానీ, రెండో శాఖైన మానవ వనరుల శాఖ విషయంలో మాత్రం నారా లోకేష్ కు ఇబ్బందులు వచ్చే అవకాశం మెండుగా ఉందని అంటున్నారు. ఐటీ శాఖ అనేది.. భావోద్రేకాలు.. సంబంధించినది కాదు., ఇక్కడ ఎలాంటి నిర్ణయం తీసుకున్నా.. ఎవరూ హర్ట్ కారు. కానీ, విద్యా శాఖ విషయంలో ఏ నిర్ణయం తీసుకున్నా.. అది లక్షలాది మంది విద్యార్థులపైనా.. ఉపాధ్యాయులపైనా.. తల్లిదండ్రులపైనా ప్రభావం చూపించే అవకాశం మెండుగా ఉంది. గతంలో వైసీపీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలే ఎన్నికల్లో ఆ పార్టీని ఓడించాయి. ఉపాధ్యాయులు ధర్నాలు.. నిరసన పేరుతో అట్టుడికించారు. దీనికి ప్రధాన కారణం.. అటెండెన్సు, మధ్యాహ్న భోజనం పర్యవేక్షణ, బాత్ రూంల పర్యవేక్షణ, విద్యార్థుల పుస్తకాల పంపిణీ వంటి కీలక అంశాలు. నిజానికి ఈ పనులు ఎక్కడైనా ఉపాధ్యాయులే చేయాలి. గతంలోనూ ఈ రూల్ ఉంది. కానీ **మిగతా 2లో..**

## రామోజీకి మరో అరుదైన గౌరవం

### ప్రెస్ అకాడమీ పేరు మార్పు?



**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్ :** రామోజీ గ్రూపు సంస్థల ఛైర్మన్ రామోజీరావు సంస్కరణ సభకు ఏపీ ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ మేరకు రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి కొలుసు పార్థసారథి ఈ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. దీనికోసం ఈ నెల 27న విజయవాడ శివార్లలోని అనుమోలు గార్డెన్స్ లో సంస్మరణ సభ నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో ఏర్పాట్లపై మంత్రి సమీక్షించారు. ఇందులో భాగంగా... రామోజీరావు జీవిత విశేషాలు **మిగతా 2లో..**

## అమ్రపాలికి కీలక బాధ్యతలు!



**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్ :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఇందులో భాగంగా 44మంది అధికారుల బదిలీలపై ఉత్తర్వ్యులు జారీ చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. త్వరలో మంత్రివర్గ విస్తరణ చేపట్టనున్నారని తెలుస్తుంది. ఇదే సమయంలో అధికార యంత్రాంగం విషయంలోనూ రేవంత్ కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఇందులో భాగంగా సుమారు 44మంది ఐఏఎస్ అధికారుల బదిలీలపై ఉత్తర్వ్యులు జారీ చేశారు. ఈ సమయంలో అమ్రపాలి విషయంలో కీలక నిర్ణయం తీసుకున్నారు. తాజాగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఇందులో భాగంగా 44మంది అధికారుల బదిలీలపై ఉత్తర్వ్యులు జారీ చేశారు. ఇందులో **మిగతా 2లో..**

## లోక్‌సభలో రామ్మోహన్ నాయుడు



### పార్లమెంటుకు సైకిల్ పై వెళ్లిన టీడీపీ ఎంపీ!

**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :** 18వ లోక్ సభ తొలి సమావేశాలు కొనసాగుతున్నాయి. ఈ సమయంలో కొత్తగా ఎన్నికైన లోక్ సభ సభ్యులతో ప్రొటెం స్పీకర్ భర్తృహరి మహతాబ్ ప్రమాణం స్వీకారం చేయిస్తున్నారు. ఇందులో భాగంగా తొలుత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వారణాసి ఎంపీగా ప్రమాణం చేశారు. అనంతరం కేంద్రమంత్రులు, ఇతర సభ్యులు ప్రమాణం చేస్తున్నారు. ఈ క్రమంలోనే తెలుగు రాష్ట్రాలకు చెందిన కేంద్రమంత్రులు రామ్మోహన్ నాయుడు, కిషన్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. ఇందులో **మిగతా 2లో..**



## అమరావతి కోసం కేంద్రంతో సీఆర్డీఏ మంతనాలు!



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్** గత వైసీపీ ప్రభుత్వంలో అమరావతి రాజధానిని మాజీ ముఖ్యమంత్రి జగన్ పూర్తిగా నిర్వీర్యం చేసిన సంగతి తెలిసిందే. ఆ క్రమంలోనే రాష్ట్ర ప్రజలు వైసీపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటు వేసి కూటమి ప్రభుత్వాన్ని అఖండ మెజారిటీతో గెలిపించారు. ఈ నేపథ్యంలోనే అమరావతి పునర్నిర్మాణం కోసం ఏపీ సీఎం చంద్రబాబు వడివడిగా అడుగులు వేస్తున్నారు. ఇక, ఎన్డీఏ ప్రభుత్వం కేంద్రంలో కూడా అధికారం ఉండడంతో అమరావతి రాజధాని నిర్మాణం సత్వరంగా పూర్తి చేయడం కోసం కేంద్రం నుంచి కూడా చంద్రబాబు సహకారం తీసుకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వ అధికారులు, సీఆర్డీఏ అధికారులు అమరావతి నిర్మాణంపై సంప్రదింపులు జరుపుతున్నారు. 2014-2019 మధ్యలో టీడీపీ హయాంలో పది నుంచి పదిహేను కేంద్ర సంస్థలకు అమరావతి ప్రాంతంలో భూములను కేటాయించారు. కానీ, నిర్మాణాలు జరగలేదు. తాజాగా మరోసారి చంద్రబాబు ముఖ్యమంత్రి కావడంతో ఈ ప్రాంతంలో తమ భవనాల నిర్మాణాలను ప్రారంభించేందుకు ఆయా సంస్థలు **మిగతా 2లో..**

## తిహాడ్ జైలులో కీలక మహిళా నేత 'సెంచరీ'



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :** మద్యం కుంభకోణంలో చిక్కుకుని కష్టాలు అనుభవిస్తున్నారు. ఊహించని పరిస్థితి తెలంగాణ ఉద్యమ కారిణిగా, రాష్ట్రాన్ని సాధించిన పార్టీ అధినేత కుమార్తెగా, ఎంపీగా పనిచేసిన వ్యక్తిగా, ఎమ్మెల్సీగా ఉన్న నాయకురాలిగా కల్వకుంట్ల కవిత ప్రస్తుతం ఎవరూ ఊహించని **మిగతా 2లో..**

## రోజుకొక ఎమ్మెల్యే జంప్!

**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్** రాజకీయాల్లో జంపింగ్ జఫాంగులు ఎక్కువ అయిపోయారు. ఒకపుడు పార్టీ మారాలంటే సవా లక్ష ఆలోచనలు చేసేవారు. ఇపుడు అలా కాదు ఎలాంటి బిడియం లేకుండా ఉన్న జెండా కింద పడేసి కొత్త జెండా పట్టుకుంటున్నారు. దానికి ముద్దుగా చెబుతున్న పేరు ప్రజల కోసం అని. తమను నమ్ముకున్న ప్రజలకు నిధులు కావాలి, అభివృద్ధి జరగాలి అందుకే పార్టీ మార్పు అని బోల్డ్ గా ఒక స్టేట్మెంట్ వదిలేసి అధికార పక్షంలోకి జంప్ చేస్తున్నారు. అధికారం ఎక్కడ ఉంటే అక్కడికి వెళ్లిపోవడమే వర్తమానంలో సాగుతున్న రాజకీయం. తమను ఫలానా గుర్తు మీద ప్రజలు ఎన్నుకున్నారు కాబట్టి పార్టీ మారడం వారిని మోసగించినట్లు అవుతుందని అసలు ఆలోచించలేక పోతున్నారు. ఇదిలా ఉంటే ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఒక్క సీటూ కూడా తెచ్చుకోలేక **మిగతా 2లో..**

(మొదటిపేజీ తరువాయి)

## ఇంటింటికీ పెన్షన్లపై కసరత్తు

అంశాలపై శ్వేతపత్రాలు విడుదల చేయాలని నిర్ణయించారు.

జూలై 1న రూ.7000 పెన్షన్ పై క్లారిటీ!

ఇందులో భగంగా ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు చంద్రబాబు చేసిన తొలి ఐదు సంతకాలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఏపీలో నూతన ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత మొట్టమొదటి మంత్రివర్గ సమావేశం ఈ రోజు జరుగుతున్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా సీఎం చంద్రబాఉ అధ్యక్షతన ఏపీ మంత్రివర్గం ఈరోజు సమావేశమపై పలు కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారని తెలుస్తుంది. ఇందులో భాగంగా తాజాగా ఏపీలో పెన్షన్ పెంపు, పెన్షన్ ఏరియర్స్ విషయంలోనూ సర్కార్ కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తుంది. సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరుగుతున్న మంత్రివర్గ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారని తెలుస్తుంది. ఇందులో భగంగా ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు చంద్రబాబు చేసిన తొలి ఐదు సంతకాలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఇందులో భాగంగా... పెన్షన్ పెంపుపై మంత్రివర్గంలో చర్చించారు. ఈ సందర్భంగా... రూ.3వేల నుంచి రూ.4వేలకు పెంచే నిర్ణయానికి ఆమొదం తెలిపారు. ఇదే సమయంలో జూలై 1 నుంచి పెన్షన్ ను నాలుగు వేల రూపాయలు చేయడంతోపాటు.. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు గత మూడు నెలలకు కలిపి ఒక్కొక్కరికీ రూ.7వేల పెన్షన్ ఇవ్వనున్నారు. వచ్చే నెల 1న పెంచిన పెన్షన్ ఇంటివద్దే అందజేయాలని మంత్రివర్గం నిర్ణయించింది. ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా 65 లక్షల మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికీ రూ.7వేల పెన్షన్ అందనుంది. ఇదే సమయంలో... విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ తొలి సంతకం చేసిన మెగా డీఎస్సీ ద్వారా 16,347 పోస్టుల భర్తీకి కేబినెట్ ఆమోదం తెలిపింది. దీనికి సంబంధించిన ప్రక్రియ జూలై 1 నుంచి ప్రారంభం కానుండగా... డిసెంబర్ 10లోపు ఈ ప్రక్రియ ముగించాలని నిర్ణయించారు. ఇదే సమయంలో మిగిలిన కీలక అంశాలపైనా మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఇందులో భాగంగా... ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ, నైపుణ్య గణన అంశాలపై మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఇదే క్రమంలో కొత్తగా టెట్ నిర్వహణ, టెట్ అవసరం లేకుండా డీఎస్సీ నిర్వహణ ప్రతిపాదనలపై చర్చించినట్లు తెలుస్తుంది.

ఏపీలో ఇంటింటికీ పింఛన్లు.. ఉన్నట్టా..లేనట్టా...? అయితే.. ఈసారి కూడా ఇంటింటికీ పంపిణీ చేసే అవకాశం కనిపించడం లేదు. ఎందుకంటే.. ఇప్పటి వరకు ప్రభుత్వం వలంటీర్ వ్యవస్థపై దృష్టి పెట్టలేదు. ప్రస్తుతం ఏపీలో ఆసక్తికర చర్చ తెరమీదికి వచ్చింది. మరో 7 రోజుల్లో రాష్ట్రంలో సామాజి క భద్రతా పింఛన్లను పంపిణీ చేయాల్సి ఉంది. జూలై 1వ తేదీ లేకపోతే..మరుసటి రోజైనా.. ఈ పింఛన్ల కోసం.. వృద్ధులు, దివ్యాంగులు, మహిళలు, వితంతువులు ఎదురు చూస్తున్నారు. అయితే.. ఈసారి కూడా ఇంటింటికీ పంపిణీ చేసే అవకాశం కనిపించడం లేదు. ఎందుకంటే.. ఇప్పటి వరకు ప్రభుత్వం వలంటీర్ వ్యవస్థపై దృష్టి పెట్టలేదు. వాస్తవానికి తాము అధికారంలోకి వస్తే.. జూలై 1న ఇంటింటికీ పింఛన్లు పంపిణీ చేసే బాధ్యతను తీసుకుం టామని ఎన్నికల ప్రచారంలో చంద్రబాబు చెప్పుకొచ్చారు. అది కూడా వలంటీర్ల ద్వారా నే పంపిణీ చేస్తా మన్నారు. ఇక, పింఛన్ల పెంపు అంశంపై మాత్రం అంతర్మథనం చెందుతున్నా.. సొమ్ములు సమకూర్చా లని సంబంధిత అధికారులకు ఆదేశాలు పంపించినా.. ఇంటింటికీ పంపిణీ చేసే విషయంలో మాత్రం ఇంకా చంద్రబాబు ప్రభుత్వం నిర్ణయం తీసుకోలేదు. అసలు ఈ విషయంపై ఇంకా దృష్టి కూడా పెట్టలేదు. గత మేలో జరిగిన ఎన్నికలకు ముందు వలంటీర్ వ్యవస్థను అధికారిక విధుల నుంచి ఎన్నికల సంఘం దూరం పెట్టింది. దీంతో వలంటీర్లు ఇంటికే పరిమితమయ్యారు. ఇక, కొందరు రాజీనామాలు చేశారు. కానీ.. ఇప్పటి వరకు సర్కారు వీరిని గాడిలో పెట్టలేదు. ఫలితం వచ్చి.. సర్కారు ఏర్పడి 10 రోజులకు పైగానే అయినా.. వలంటీర్ల వ్యవస్థను కొనసాగించేదీ లేనిదీ చెప్పలేదు. ఇదేసమయంలో 1వ తారీకు ఇంటింటికీ పంపిణీ చేసే పింఛన్లపైనా ప్రకటన చేయలేదు. మరో 7 రోజులు మాత్రమే సమయం ఉన్న నేపథ్యంలో చంద్రబాబు ఏం చేస్తారు? అనేది ఆసక్తిగా మారిం ది. ఉన్నవారినే కొనసాగించాలన్నా.. వారి నుంచి దరఖాస్తులు తీసుకుని స్క్రూటినీ చేసుకుని.. నియామ కాలు చేపట్టేందుకు ఎంత లేదన్నా.. వారం రోజులు పడుతుంది.

## నరేంద్ర మోదీ!

ఏర్పాటుకు ఆయనను రాష్ట్రపతి ఆహ్వానించడం.. మోదీ హ్యాట్రిక్ ప్రధాని కావడం అంతా జరిగిపోయింది. ఇక మంగళవారం నుంచి 18వ లోక్ సభ కొలువుదీరనుంది. ఎన్డీఏ పక్ష నేతగా మోదీని ఎన్నుకోవడం సరే.. అది ఓ కూటమి నాయకత్వం. కానీ, బీజేపీ లోక్ సభా పక్ష నేతగా మోదీని ఎన్నుకున్నారా? లేదా? అనేది సందిగ్ధంగా మారింది. ఎన్నికల్లో సహజంగా ఏదైనా అధిక సీట్లు సాధించిన పార్టీ పక్ష నాయకుడు రాష్ట్రాల్లో సీఎం లేదా జాతీయ స్థాయిలో ప్రధాని పదవి చేపడతారు. దీనికిముందు ఫలానా వ్యక్తిని లోక్ సభా పక్ష/శాసన సభా పక్ష నేతగా ఎన్నుకుంటారు.

## ఆత్మహత్యాయత్నం!

భాగంగా గత ఎన్నికల్లో 151 సీట్లు సాధించిన ఆ పార్టీ ఈసరి కేవలం 11 సీట్లకే పరిమితమైన పరిస్థితి. ఈ నేపథ్యంలో... పలువురు వైసీపీ నేతలకు సంబంధించిన పలు ప్రచారాలు నెట్టింట వైరల్ గా మారుతున్నాయి. ఇందులో భాగంగా... మాజీమంత్రి అనిల్ కుమార్ యాదవ్ అజ్ఞాతంలోకి వెళ్లిపోయారని.. ఓటమిని జీర్ణించుకోలేకపోతున్న ఆయన సొంత నియోజకవర్గాన్ని వదిలి వెళ్లారనే గాసిప్స్ హల్ చల్ చేశాయి. అయితే... మీడియా ముందుకు వచ్చి అనిల్ దీనిపై క్లారిటీ ఇచ్చారు. ఫలితాలు వచ్చి 10 రోజులు కూడా కాకుండా ప్రభుత్వంపై ఏమని స్పందిస్తామని అన్నారు. ఆ సంగతి అలా ఉంటే... తాజాగా విశాఖ జిల్లా పెందుర్తి మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత అదీప్ రాజు ఆత్మహత్యాయత్నం చేశారని, నిద్రమాత్రలు మింగి అపస్మారక స్థితిలోకి వెళ్లారని, దీంతో ఆయనను రాత్రికి రాత్రి ఆస్పత్రిలో జాయిన్ చేసి చికిత్స అందిస్తున్నారని ప్రచారం జరిగింది. దీంతో... ఆ ప్రచారంపై ఆయనే స్వయంగా స్పందించారు. ఈ సందర్భంగా ఓ వీడియో విడుదల చేశారు. ఇందులో భాగంగా... తాను ఆత్మహత్యాయత్నం చేసుకోలేదని.. తనకు ఆ అవసరం లేదని అదీప్ రాజు స్పష్టం చేశారు. గ్యాస్ట్రిక్ సమస్యతో ఆస్పత్రిలో చికిత్స తీసుకుని డిశ్చార్ అయ్యినట్లు అదీప్ రాజు తెలిపారు.

## మిథున్ చూపు!

చేరబోతున్నరనే ప్రచారం తెరపైకి వచ్చింది. తాజాగా దీనిపై క్లారిటీ వచ్చింది. అవును... ఏపీలో ప్రతిపక్షంలో ఉన్న పార్టీకి చెందిన కీలక నేతలు, ఎంపీలు కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీలో చేరడం ఇటీవల ఆనవాయితీగా మారిందనే కామెంట్లు వినిపిస్తున్న సంగతి తెలిసిందే. గతంలో దీనికి చాలా ఉదాహరణలే ఉన్నాయి! ఈ నేపథ్యంలోనే ఏపీలో 11 స్థానాలకే పరిమితమైన వైసీపీకి నలుగురు లోక్ సభ ఎంపీలు ఉన్నారు. వీరిలో మిథున్ రెడ్డి బీజేపీలో చేరతారనే ప్రచారం బలంగా నడిచింది. ఈ నేపథ్యంలో... జరుగుతున్న ప్రచారంపై వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి స్పందించారు.

## లోకేష్ అడుగులు ఈజీకాదు ?

అప్పటి ప్రభుత్వాలు విస్మరించాయి. ఫలితంగా ప్రబుత్వ పాఠశాలలంటే.. సమాజంలో ఏవగింపు వచ్చింది. కానీ, దీనిలో కొంత మార్పు తీసుకువస్తూ.. జగన్ సర్కారు మంచి పనే చేసింది. కానీ, అర్థమయ్యే లా చెప్పడంలో లోపమో.. లేక ఒత్తిడి గురిచేస్తున్నారన్న భావన ఉద్యోగుల్లో కలగడమో జరిగింది. దీంతో ఉపాధ్యాయులు వైసీపీ ప్రబుత్వంపై కత్తికట్టారు. కానీ.. పరీక్షల ఫలితాల విషయానికి వస్తే.. మాత్రం గతంలో కంటే వ్యవస్థ మెరుగు పడిందని.. నిపుణులు సైతం అంగీకరించారు.

## రామోజీకి మరో అరుదైన గౌరవం

పత్రికా రంగానికి ఆయన చేసిన సేవలపై ఫోటో ఎగ్జిబిషన్, షార్ట్ ఫిలిం ప్రదర్శన నిర్వహించనున్నారని అంటున్నారు. ఈ కార్యక్రమానికి ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ముఖ్య అతిథిగా హాజరవుతున్నారు. ఇదే సమయంలో సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ సహా పలువురు పాత్రికేయులు హారవుతారు.ఇదే క్రమంలో... ఆయా రంగాలకు చెందిన ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, రామోజీరావు కుటుంబ సభ్యులు హాజరవుతారని తెలుస్తుంది. ఈ సందర్భంగా ప్రభుత్వం ఈ ఏర్పాట్లకు రూ.5 కోట్లు విడుదల చేసింది. రామోజీ జ్ఞాపకాలు తెలుగువారితో చిరస్థాయిగా ఉండేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలుస్తుంది. ఈ సమయంలో మరో విషయం తెరపైకి వచ్చింది! అవును... రామోజీరావుకు అత్యున్నత గౌరవం ఇవ్వాలని ఏపీ ప్రభుత్వం భావిస్తుందని చెబుతున్నారు. ఇందులో భాగంగానే ప్రభుత్వ ఆధ్వర్యంలోనే సంస్మరణ సభ ఏర్పాటు చేస్తున్నారు. ఇదే సమయంలో... ఏపీ ప్రెస్ అకాడమీ పేరును "రామోజీ ప్రెస్ అకాడమీ"గా మార్చే ఆలోచన చేస్తున్నట్లు తెల్లుస్తుంది. ఈ మేరకు ప్రభుత్వంలో చర్చలు జరుగుతున్నాయని అంటున్నారు. ఇదే సమయంలో ఏపీ రాజధానికి అమరావతి అనే పేరును ఆయనే సూచించిన నేపథ్యంలో... రాజధాని ప్రాంతంలోనూ రామోజీ విగ్రహానికి స్థలాన్ని కేటాయించే అవకాశం ఉందని అంటున్నారు.

## అమ్రపాలికి కీలక బాధ్యతలు!

ప్రధానంగా... గ్రేటర్ హైదరాబాద్ కమిషనర్ గా అమ్రపాలీకి బాధ్యతలు అప్పగించారు. ఇదే సమయంలో పలు కీలక శాఖల్లోనూ సీనియర్లకు ప్రధాన బాధ్యతలు కేటాయిస్తూ ఆదేశాలు జారీచేశారు. ఇందులో భాగంగా... పాఠశాల విద్యాశాఖ కమిషనర్ గా నరసింహ రెడ్డి, జలమండలి ఎండీగా అశోక్ రెడ్డి, సెర్ప్ సీఈవోగా దివ్య, ఎక్సైజ్ బాధ్యతలు రిజ్వీకి అప్పగిస్తూ... జీ.హెచ్.ఎం.సీ. కమిషనర్ గా ఉన్న రొనాల్డ్ రోస్ ను ట్రాన్స్ కో ఎండీగా బదిలీచేశారు. ఇదే సమయంలో పశుసంవర్ధక శాఖ ముఖ్య కార్యదర్శిగా సవ్యసాచి ఘోష్ ని నియమించారు.

## లోక్‌సభలో రామ్మోహన్ నాయుడు

భాగంగా... వీరిద్దరూ తెలుగులో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ నేపథ్యంలో తొలిరోజు 280 మంది ఎంపీలు ప్రమాణం చేయనున్నారు. అనంతరం స్పీకర్ ఎన్నికకు నామినేషన్ కార్యక్రమం మొదలవుతుంది. దీంతో మిగిలిన వారు మంగళవారం ప్రమాణ స్వీకారం చేస్తారు. ఇదే క్రమంలో ఈ నెల 26న స్పీకర్ ఎన్నికా పూర్తవుతుంది. అనంతరం 27న రాజ్యసభ సమావేశాలు కూడా ప్రారంభమవుతాయి. అదే రోజు ఉభయ సభలనూ ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రసంగించనున్నారు.

పార్లమెంటుకు సైకిల్ పై వెళ్లిన టీడీపీ ఎంపీ!:

ఈ రోజు లోక్ సభ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ ఎంపీ ఢిల్లీలో లోక్ సభకు సైకిల్ పై వెళ్లారు. ఢిల్లీలోని తాను నివాసం అంటున్న అతిథి గృహం నుంచి సైకిల్ తొక్కుకుంటూ పార్లమెంటుకు వెళ్లారు. ఈ క్రమంలో ముందుగా తన తల్లికి పాదాభివందనం చేసిన అప్పలనాయుడు.. అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి బయటకు వచ్చారు. ఈ సమయంలో తెలుగు సంప్రదాయమైన పంచెకట్టులో కనిపించారు. కాగా... కలిశెట్టి అప్పలనాయుడు టీడీపీలో సాధారణ కార్యకర్తగా ప్రస్థానం ప్రారంభించారు.

## మహిళా నేత 'సెంచరీ'

పరిస్థితుల్లో చిక్కుకున్నారు. కనీసం ఆమె కలలో కూడా ఇలాంటి ఇబ్బందిని ఎదుర్కొంటానని అనుకుని ఉండరు. మరోవైపు కవిత తిహాడ్ జైలులో ఉన్నారు. ఆమె అరెస్టయి సోమవారంతో 100 రోజులు పూర్తవుతోంది. బెయిల్ ఎప్పుడో..? ఢిల్లీ మద్యం కేసులో తిహాడ్ జైలులో ఉన్న కవితకు బెయిల్ లభించేది ఎప్పుడో తెలియడం లేదు.

## రోజుకొక ఎమ్మెల్యే జంప్!

చతికిలపడింది. జీరో మార్కులను సాధించింది దాంతో బీఆర్ఎస్ ఫ్యూచర్ మీద బెంగటిల్లి పార్టీ మారుతున్నారా లేక తమ రాజకీయం ఎపుడు అధికార పార్టీలోనే సాగాలని భావించి గోడ దూకుతున్నారా తెలియదు కానీ జంపింగులు అయితే ఒక రేంజిలో తెలంగాణాలో సాగుతున్నాయి. ఒకరి తరువాత మరొకరు అనుకుంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అంతా కాంగ్రెస్ కి దగ్గర అవుతున్నారు.

## సీఆర్డీఏ మంతనాలు!

మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. ఆ భూముల విషయంలో ఆయా సంస్థల ప్రణాళికలు చెప్పాలని సీఆర్డీఏ అధికారుల నుంచి ఆయా సంస్థలకు ఫోన్లు వెళ్ళాయని తెలుస్తోంది. అయితే, అక్కడ స్థలాల పరిస్థితి తమకు చూపిస్తే నిర్మాణాలు ప్రారంభించేందుకు కొంతమంది కొన్ని సంస్థలు ప్రతినిధులు సూత్రప్రాయంగా అంగీకరించినట్లుగా తెలుస్తోంది. నాబార్డ్, ఎస్బిఐ, యూనియన్ బ్యాంక్, కెనరా బ్యాంక్, ఎల్ఐసి, ఇండియన్ ఆయిల్, హెచ్పీసీఎల్ వంటి సంస్థలు అమరావతిలో తమ కార్యాలయాల ఏర్పాటుకు ఆసక్తిగా ఉన్నట్లుగా తెలుస్తోంది. ఇక, ఈ రోజు జరుగుతున్న తొలి క్యాబినెట్ భేటీ సందర్భంగా కూడా అమరావతి పునర్నిర్మాణంపై, ఇక్కడ సంస్థల ఏర్పాటుపై మంత్రివర్గంతో చంద్రబాబు చర్చించి ఓ నిర్ణయానికి వచ్చే అవకాశం ఉందని. మరోవైపు, ఈరోజు నుంచి పార్లమెంటు సమావేశాలు ప్రారంభం కాబోతున్న నేపథ్యంలో అమరావతి కోసం కేంద్రంతోపాటు ఇతర ఆర్థిక సంస్థల నుంచి నిధులు సేకరించి అమరావతి నిర్మాణాన్ని వేగవంతం చేసేలా చంద్రబాబు చర్యలు తీసుకుంటున్నారు. మొత్తం మూడు ఫేజుల్లో అమరావతి నిర్మాణం పూర్తి చేయాలని ఏపీ ప్రభుత్వం ప్రకటించింది. ఇందుకోసం లక్ష కోట్ల వరకు ఖర్చు చేయాలని అంచనా వేశారు. తొలిదశలో భాగంగా మౌళిక వసతుల కల్పనకు ప్రాధాన్యతనివ్వనున్నారు. అందుకోసం, మొత్తం 38 వేల కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందని అంచనా.

### జనచైతన్యంలో ఎందరికో స్ఫూర్తి
## శ్రీశ్రీ సాహిత్యం అజరామం





**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్:** జనచైతన్యం ఆశిస్తూ ఎందరికో స్ఫూర్తినిచ్చిన శ్రీశ్రీ సాహిత్యం అజరామరమని ప్రముఖ సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ అన్నారు. మహాకవి శ్రీశ్రీ వర్ధంతి సందర్భంగా ఎక్రే సాహిత్య సేవా సంస్థ ఆధ్వర్యంలో శనివారం రాత్రి హనుమంతరాయ గ్రంథాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎక్రే సంస్థ అధ్యక్షుడు కొల్లూరి అధ్యక్షతన అశోక్ తేజకు శ్రీశ్రీ అవార్డును ప్రదానం చేశారు. ముందుగా డాక్టర్ రాయవరపు సత్యభామ జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా అశోక్ తేజ మాట్లాడుతూ..శ్రీశ్రీ నేటితరం యువతకు ఆదర్శనీయులని పేర్కొన్నారు. ఆయన పేరుతో అవార్డు అందుకోవడం ఎంతో ఆనందంగా ఉందని, తన బాధ్యతను మరింత గుర్తు చేసిందన్నారు. నేను సైతం.. పాట తనకు మంచి పేరు తీసుకొచ్చింద న్నారు. 1930కి ముందు నన్ను సాహిత్యం నడిపిం దని.. ఆ తర్వాత నేను సాహిత్యాన్ని నడిపానని మహాకవి ధైర్యం చెప్పారని గుర్తు చేశారు. దర్శకుడు దాసరి నారాయణరావు.. తనను ఎంతో ప్రోత్సహిం చారని తెలిపారు. తండ్రి సుద్దాల హనుమంతు గొప్ప కవి, స్వాతంత్ర్య సమరయోధుడని చెప్పారు. మాజీ మంత్రి డొక్కా మాణిక్యవరప్రసాద్ మాట్లాడుతూ.. అశోక్ తేజ సినీ గీతాలు ప్రభోదాత్మకంగా ఉంటాయని కొనియాడారు. ఆయన తండ్రి ద్వారా వచ్చిన సాహిత్యం పరిపూర్ణ కవిగా మార్చిందని పేర్కొన్నారు. సుద్దాల అశోక్ తేజను సత్కరిస్తున్న కొల్లూరి, మాణిక్యవరప్రసాద్. పక్కనే సుధాకర్బాబు, విజయదుర్గా పావని, రామసుబ్బారెడ్డి,డాక్టర్ రాయవరపు సత్యభామ, గుప్తా తదితరులున్నారు. శ్రీశ్రీకి విజయవాడ నగరంతో విడదీయరాని అనుబంధం ఉందని మానసిక వైద్య నిపుణుడు డాక్టర్ ఇండ్ల రామసుబ్బారెడ్డి అన్నారు. ఆయన గీతాలు తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో చిరస్థాయిగా నిలుస్తాయని న్యాయ వాది వేముల హజరత్తయ్య గుప్తా పేర్కొన్నారు. అశోక్తేజను డాక్టర్ యక్కటి సుధాకర్బాబు, విజయదుర్గాపావని తదితరులు సత్కరించారు. సభలో నేను సైతం పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సి.హెచ్.మనోజ్ కుమార్,డాక్టర్ రాయవరపు సత్యభామ, ఎస్.రామలింగరాజు, పొత్తూరి సీతారామారావు తదితరులు పాల్గొన్నారు. సంస్థ కార్యదర్శి బోడి ఆంజనేయ రాజు, చామర్తి వెంకటసుబ్బయ్య, బ్రహ్మదేశం వసంతకుమార్ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

### మంత్రి సుభాష్‌ని మర్యాదపూర్వకంగా
## కలిసిన డా. చప్పిడి



**కాకినాడ రూరల్, విశ్వంవాయిస్ న్యూస్:** గత ఎన్నికలలో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం నియోజకవర్గం శాసన సభ్యునిగా ఎన్నికై రాష్ట్ర మంత్రివర్గంలో కార్మిక, ఫ్యాక్టరీలు, బాయిలర్లు బీమా వైద్య సేవల మంత్రిగా బాధ్యతలు చేపట్టి తొలిసారి కాకినాడ విచ్చేసిన వాసంశెట్టి సుభాష్ ను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆరోగ్య విభాగ కార్యనిర్వాహక కార్యదర్శి, పాయకరావుపేట నియోజకవర్గం పరిశీలకులు డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా డా చప్పిడి మాట్లాడుతూ అతి చిన్న వయసులోనే అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజల మెప్పుతో రాజకీయాల్లోకి రంగ ప్రవేశం చేసి అతి తక్కువ సమయంలోనే ఎమ్మెల్యేగా మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన వ్యక్తి సుభాష్ అని, తనకు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని రాష్ట్రంలో కార్మికులకు అండగా ఉంటూ ఎటువంటి సమస్యనైనా ఎదుర్కొనగల సత్తా ఉన్న వ్యక్తి అని కొనియాడారు. అనంతరం మంత్రి సుభాష్ కు శుభాకాంక్షలు తెలియ చేశారు.

### కోడిగుడ్డుతో పలు
## ఆరోగ్య ప్రయోజనాలు



**కాకినాడ రూరల్, విశ్వంవాయిస్ న్యూస్:** ప్రతిరోజూ గ్లాసు పాలూ, ఒక కోడిగుడ్డూ తీసుకుంటే ఆరోగ్యానికి మంచిదన్న సంగతి తెలిసిందే. కానీ గుడ్డు పురాతన కాలం నుండి ఆహారంలో ప్రధానమైందని దీనితో పలు ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని విశ్రాంతి ఉపాధ్యాయులు నిమ్మకాయల వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. రమణయ్యపేట ఏపీఐఐసీ కాలనీ అడబాల ట్రస్ట్ కార్యాలయంలో లయన్స్ క్లబ్ కాకినాడ ప్రొఫెషనల్ ఆధ్వర్యంలో పేదలకు గుడ్లు పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుడ్డులో పలు పోషకాలు ఉన్నాయన్నారు. విటమిన్ డి, ఇ, బి6, కాల్షియం, జింకు కూడా తగిన మోతాదులో ఉంటాయని అన్నారు. ఒమేగా 3 కొవ్వును కూడా కలిగి ఉంటాయని వెంకటేశ్వర రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల సంక్షేమ అధికారి సిహెచ్. వెంకట్రావు, అడబాల రత్న ప్రసాద్, రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.

### అభివృద్ధి కొరవడిన అనపర్తి
## నియోజకవర్గాన్ని పునరుద్ధరించాలి

**అనపర్తి మండలం రామవరం గ్రామంలో అద్వానంగా తయారైన రామవరం - రాయవరం రోడ్**
**పంచాయతీరాజ్ అధికారులతో పరిశీలన**
**త్వరతగతిన అభివృద్ధి పనులు చేపట్టాలని ఆదేశాలు**
**అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి**

అనపర్తి, విశ్వంవాయిస్ న్యూస్: అనంతరం అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసిపి ప్రభుత్వం లో అనపర్తి నియోజకవర్గం అభివృద్ధికి ఆమడ దూరంలో నిలిచిపోయిందని దానిని పునరుద్ధరించి, అభివృద్ధి వైపు నియోజకవర్గాన్ని నడిపించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్న అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. రహదారులు, తాగునీరు,సాగునీరు ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించి వైయస్సార్ ప్రభుత్వంలో నిర్వీర్యం చేశారని ఏ గ్రామానికి వెళ్ళిన అన్ని సమస్యలు ఎదురవుతున్నాయన్నారు. తాను ఐదున్నర ఏళ్ల క్రితం రామదాసు పుంత రోడ్డును అభివృద్ధి పరచడానికి నిధులు తీసుకొచ్చానని నిర్మాణంలో ఉండగా ప్రభుత్వాలు మారిపోవడంతో కాంట్రాక్టర్ను బెదిరించి 10 శాతం కమీషన్ ఇస్తేనే ఆ వర్కు కొనసాగించాలని లేదంటే టెండర్ క్యాన్సిల్ చేస్తామంటూ బెదిరించి మరీ కాంట్రాక్టును రద్దు చేసిన ఘనత షాడో ఎమ్మెల్యే కి దక్కుతుందన్నారు. ఆ రోడ్డు దుస్థితిని చూసి ప్రజలు పడుతున్న ఇబ్బందులను చూసి తాను జిల్లా కలెక్టర్ కలవడం జరిగిందని తాను దరఖాస్తు ఇచ్చిన కొన్ని గంటలలోనే కోటి 50 లక్షల రూపాయలు మంజూరు చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందన్నారు. ఇదే విషయాన్ని మాజీ ఎమ్మెల్యే తన హయాంలో ఎందుకు చేయలేకపోయారు అర్థం కావడం లేదన్నారు. పాడైపోయిన ఆ రోడ్డు కోసం ఎవరైనా సూర్యనారాయణ రెడ్డి దగ్గరికి వెళితే అది మూలారెడ్డి కుటుంబానికి చెందిన రోడ్డు అంటూ ప్రచారం నిర్వహిస్తూ దానిని పట్టించుకోకపోవడం వంటి విషయాలు వారి విజ్ఞతకే అద్దం పడుతుందన్నారు. అనపర్తి నియోజకవర్గంలో అత్యవసరంగా కొన్ని రహదారులను నిర్మించాల్సి ఉందని ప్రాధాన్యత క్రమంలో అన్ని రోడ్ల నిర్మాణానికి కృషి చేస్తానన్నారు. అలాగే కాకినాడ - రాజమండ్రి మధ్య ఉన్న కెనాల్ రోడ్డును త్వరితగతిన మరమ్మతులు చేయాల్సిందిగా ఆయా శాఖ మంత్రిని, ఉన్నతాధికారులను కోరడం జరిగిందన్నారు. తాత్కాలిక చర్యలు అనంతరం కెనాల్ రోడ్డును పూర్తిస్థాయిలో పునరుద్ధరించడం కోసం కొన్ని ఆలోచనలు ఉన్నాయని వాటిని అమలు చేసి రోడ్డు నిర్మాణం చేపడతామన్నారు. అనంతరం పంచాయతీరాజ్ డి.ఇ. తో కలిసి రామదాసు పుంత రోడ్డును పరిశీలించి వీలైనంత తొందరలో నిర్మాణాన్ని పూర్తి చేయాలని ఆదేశించారు.

# ప్రతీ ఒక్కరూ చదువుకోవాలి... ప్రయోజకులు కావాలి

**గొంధికొత్తపల్లి, గౌరంపేటలో అంగన్వాడీ పిలుస్తోంది.. చిన్నారి విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే వేడుకలు**





**శంఖవరం, విశ్వం వాయిస్ :** ప్రతి ఒక్కరూ చదువుకోవాలని, తద్వారా ప్రతీ ఒక్కరూ ప్రయోజకులు కావాలని, అందుకు చిన్నారులకు పూర్వ ప్రాథమిక విద్యా స్థాయిలో అంగన్వాడీ కేంద్రాలు, ప్రాథమిక విద్యా స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలు చక్కని వేదికలని శంఖవరం ఐసిడిఎస్ సిడిపిఓ. తేపర్తి దేవీరత్న పద్మావతి పేర్కొన్నారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం శంఖవరంలోని ఐసిడిఎస్ కార్యాలయం ఆధ్వర్యంలో శంఖవరం సెక్టార్ పరిధిలోని గొంధికొత్తపల్లి, గౌరంపేట గ్రామాల్లోని మండల ప్రజా పరిషత్తు ప్రాథమిక పాఠశాల్లో మండల విద్యాశాఖ, ఐసిడిఎస్. సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో సెక్టార్ సూపర్ వైజర్ వి.అరుణశ్రీ అధ్యక్షతన నిర్వహించిన ఈ అవగాహనా కార్యక్రమాల్లో మన అంగన్వాడీ బడి పిలుస్తోంది ..., గ్రాడ్యుయేషన్ డే..., నేను బడికి పోతా" విద్యా సంబంధ ప్రభుత్వ కార్యక్రమాలను సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ సిబ్బంది, ప్రభుత్వ పాఠశాలల సిబ్బంది, బడుల్లో చేరాల్సిన చిన్నారులు, వారి తల్లి, దండ్రులను ఉద్దేశించి సిడిపిఓ. దేవీరత్న పద్మావతి మాట్లాడారు. చదువుకున్న వ్యక్తి కుటుంబానికి శక్తి అని, అందుకే బడి ఈడు బాలబాలికలు అందరిని బడిలో చేర్పించడమే "నేను బడికి పోతా" కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని, అందువల్ల బడి ఈడు పిల్లలు అందరూ కూడా బడికి వెళుతూ విధిగా విద్యను అభ్యసించాలని ఆమె సూచించారు. ఈడు గల ఐదేళ్ల వయసు కలిగిన పిల్లలు అందరినీ బడిలో చేర్చే కార్య క్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తోందని తెలిపారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో విద్యను అభ్యసించిన విద్యార్థులు అన్ని విషయాల్లో పరిపూర్ణ జ్ఞానం కలిగి నిష్ణాతులై ప్రయోజకులుగా ఉంటారని, పిల్లలను బడికి పంపడం వలన చేకూరే ప్రయోజనాలు అన్నింటినీ వివరించారు. "నేను బడికి పోతా" కార్యక్రమంలో గ్రామంలో బడి బయట ఉన్న బడి ఈడు పిల్లలను గుర్తిస్తారని చెప్పారు. గుర్తించిన పిల్లలను తల్లి తండ్రుల సహాయంతో బడిలో చేర్పిస్తారన్నారు. బడిలో చేరిన బడి ఈడు పిల్లలకు స్టూడెంట్ కిట్, ఇతర విద్యా ప్రోత్సహకాలను అందిస్తారని తెలిపారు. నూతనంగా బడిలో చేరిన పిల్లల సామర్థ్యాలన మదింపుచేసి, వయసుకు తగిన తరగతిలో చేర్చి ఆ తరగతి స్థాయి అందుకునేందుకు బ్రిడ్జి కోర్సునూ ఉపయోగిస్తారని చెప్పారు. బడి ఈడు పిల్లలు అందరినీ బడిలో చేర్చి బడి బయట పిల్లలు లేని గ్రామంగా ప్రకటించడమే "నేను బడికి పోతా" కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని సిడిపీఓ వివరించారు. మూడేళ్ల వయసు నిండిన బాల బాలికలు అందరినీ ఆయా పిల్లల నివాసిత ప్రాంతాల్లోని సమీప అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించాలని కోరుతూ ఐసిడిఎస్ సిడిపిఓ. తేపర్తి దేవీరత్న పద్మావతి పిలుపును ఇచ్చారు. వీరికి విద్యా బుద్ధులు నేర్పించడం తోపాటు గర్భిణీలు, బాలింతలకు ఇచ్చే పౌష్టికాహారాన్ని ఈ పిల్లలకు కూడా ఇస్తామన్నారు. వీరికి అంగన్వాడీ కేంద్రాల్లో ఐదేళ్ల పూర్వ ప్రాథమిక విద్యాభ్యాసం అనంతరం వీరిని ఉత్తీర్ణులను చేసి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలకు సన్నద్ధం చేసి, వీరికి గ్రాడ్యుయేషన్ డే వేడుకలను నిర్వహించి, ఆపై తల్లిదండ్రుల సమ్మతితో తమ శాఖ సిబ్బందే స్వయంగా ఆయా ప్రభుత్వ పాఠశాలల్లోని ఒకటో తరగతి విద్యాభ్యాసం కోసం చేర్చడమే మన అంగన్వాడీ బడి పిలుస్తోంది కార్యక్రమం లక్ష్యం అన్నారు. ఆట పాటలతో కూడుకున్న అమ్మ ఒడి లాంటిది అంగన్వాడీ బడి అని, పిల్లల్ని మూడేళ్ల ప్రాయం నుంచే అంగన్వాడీ బడికి పంపండని పిలుపును ఇచ్చారు. మూడు సంవత్సరాల నుండి ఐదు సంవత్సరాల వరకు ప్రీ స్కూల్ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో చిన్న పిల్లలకు మంచి ఆట పాటలు, కథ, కథనాలతో సృజనాత్మకత సంసిద్ధతతో కూడిన పూర్వ ప్రాథమిక విద్యా కార్యక్రమాల అంశాలను అర్థవంతంగా బోధిస్తామని చెప్పారు. దీనివల్ల పిల్లల్లో చిన్నప్పటి నుంచే మంచి వినికిడి, గ్రహణ శక్తి క్రమంగా మెరుగు పడుతుందని తెలిపారు. అంగన్వాడీ కార్యక్రమాలు పిల్లల శారీరక, మానసిక అభివృద్ధికి ఎంతో దోహద పడతాయని తల్లి దండ్రులు గమనించాలని ఆమె కోరారు. బాలింతలకు, గర్భిణీలకు ప్రభుత్వం అందిస్తున్న మంచి పౌష్టికరమైన ఆహారాన్ని చిన్నారులకు కూడా వారి ఎదుగుదలకు అందిస్తాం అన్నారు. మంచి మంచి ఆరోగ్య సూత్రాలను తెలియజేస్తా మన్నారు. పిల్లలు పాఠశాలలకు వెళ్ళేందుకు అంగన్వాడీ కేంద్రాల్లోనే పునాది పడుతుంది న్నారు. అందువల్ల మూడు సంవత్సరాల వయసు పైబడిన చిన్నారులు అందరూ అంగన్వాడీ కేంద్రాల్లోనే ఉండాలని తల్లిలకు సూచించారు. బాల బాలికలకు వికాసం ప్రయోజనం కల్పించడానికి వారిని అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించాలని కోరుతూ గ్రామాల్లోని ఆయా అంగన్వాడీ కేంద్రాల పరిధిలో నివాసం ఉంటున్న ప్రాంతాల్లోని విద్యార్థిని, విద్యార్థుల తల్లి దండ్రులకు సదస్సులు నిర్వహిస్తున్నామని చెప్పారు. వర్షాల కారణంగా వీలును బట్టి అవగాహన ర్యాలీలను కూడా నిర్వహిస్తామని సీడీపీఓ తేపర్తి దేవీరత్న పద్మావతి చిన్నారుల తల్లులకు వివరించారు. అందరూ చదవాలి.. అందరూ ఎదగాలి... మన ఊరి బడి మన పాలిట గుడి... అని నినాదాలు చేసారు. అనంతరం కొంత మంది చిన్నారులకు గ్రాడ్యుయేషన్ డేను నిర్వహించి పాఠశాలల్లో చేర్పించారు. ఈ కార్యక్రమాల్లో గొంధికొత్తపల్లి సర్పంచ్ ఈగల విజయ దుర్గ, ఎంపీటీసీ సభ్యురాలు ఈగల చిన్నములు, గొంధికొత్తపల్లి హెచ్ఎం.కె. చిన్నారావు, గౌరంపేట హెచ్ఎం. ఎం.సతిబాబు, అంగన్వాడీ కార్యకర్తలు, సిబ్బంది జి.కృష్ణవేణి, కె.నాగమణి, బి.సూర్యకాంతం, వి.అంజలి, వికుమారి, ఎం.సోము లమ్మ, ఎన్.శాంతకుమారి, సిహెచ్.చెల్లారత్నం, ఎం.సత్యవతి, ఈగల దేవుళ్ళు, ఈగల త్రిమూర్తులు, ఎం.సత్యనారాయణ, ఈగల రమణ, బి.లోవరాజు, ఆయా గ్రామా పెద్దలు పాల్గొన్నారు.

# ఎడిటర్ వాయిస్

## వాస్తవ ప్రతీకలు

నిజం నిష్ఠూరంగానే కాదు%నగ్నంగానూ ఉంటుంది. అణచివేత ఎప్పుడూ ఆక్రోశం, ఆగ్రహజ్వాలగానే మారుతుంది. అల్లకల్లోలం సృష్టిస్తుంది. నిర్భయంతో వుండే గుండెలను నిర్బంధం ఎప్పుడూ నియంత్రించలేదు. అంతేకాదు% నియంతలెప్పుడూ నిటారుగా నిలువలేరు. నిలిచిన దాఖలాలు చరిత్రలో లేవు. విమర్శ, వ్యంగ్యం, ప్రశ్నించేతత్వం కళలకు జీవం పోస్తాయి. అలాంటి కళలకు ఒకప్పుడు విశ్వవిద్యాలయాలు, ఉన్నత విద్యాసంస్థల నుంచి గొప్ప ప్రోత్సాహం లభించేది. వీధిలోనైనా విశ్వవిద్యాలయం లోనైనా నిగ్గదీసి అడిగేది, పిడికిలి బిగించి ప్రశ్నించే గొంతుక కళా రూపమే. ప్రఖ్యాత నాటకకర్త షేక్స్పియర్ 'నాటక రంగస్థలం ప్రకృతికి పట్టే అద్దం వంటిది' అంటాడు. ఈ పాత్రలు నిజమైన వ్యక్తులు కారు. నిజమైన వ్యక్తులవలె రూపొందించబడి, వ్యవహ రించే ప్రతీకలు. 'అవస్థాను కృతిర్నాట్యమ్' అంటాడు ధనుంజ యుడు. అంటే 'నాట్యం జీవితంలోని విభిన్న అవస్థలకు అనుకృతి'. ప్రజల అవస్థల రూపాన్ని వ్యంగ్యంగానో, చురుక్కుమనేలాగో ప్రతీక పాత్రలు రూపుకట్టిస్తాయి. భారతీయులకు విస్తారమైన సాంస్కృతిక వారసత్వం వుంది. సాహిత్యం, కళారూపాలు, నాటకాలను నిత్యం సజీవంగా వుంచే బుద్ధిజీవులు ఈ గడ్డపై వున్నారు. కళ కళకోసం కాదు% ప్రజలకోసం అంటూ వీధి నాటక కేతనమైన సఫ్దర్ హష్మీ హత్య భారతదేశ మనస్సాక్షిని కదిలించింది. దేశంలోని ప్రతి నాడినీ తాకింది. 'నా గుండెల్లో సూది గుచ్చుకుంటే చాలు% ఏ శ్రీశ్రీ కలం కరిగో విప్లవ గేయాన్నైపోయుందును' అంటాడో కవి. ప్రజా చైతన్యానికి వీధి నాటికను అత్యంత చైతన్యవంతంగా వినియోగించిన గొప్ప కళాకారుడు హష్మీ. స్వేచ్ఛా స్వాతంత్ర్యం, రాజకీయాలు-నేర సంబంధాలపై అసహనం, ఉదారవాద ప్రజాస్వామ్యంపై స్వారీ చేసే క్రూరమైన శక్తులతో ఘర్షణ పడినందునే హష్మీ హత్యగావించబడ్డాడు. ప్రశ్నించే గొంతులు, నినదించే పిడికిళ్లు అప్పుడు, ఇప్పుడు, ఎప్పుడూ వుంటాయి. అయితే, హత్యలు, నిరంకుశ అణచివేతలు ఇప్పుడు మరింత పెరిగాయి. ఈ కోవలో వెల్లువెత్తిన అనేక ఉద్యమాలను చూశాం. రైతుల సుదీర్ఘ ఉద్యమం, హిజాబ్ ఆంక్షలకు ఎదురు తిరిగిన అమ్మాయిల చైతన్యం ఈ నేలపైనే చూశాం. నిజం కోసం నిలబడి ప్రాణాలర్పించిన కల్బుర్గి, పన్సారే, దబోల్కర్, గౌరీ లంకేష్ వంటి వారినీ చూశాం. తాజాగా రామాయణాన్ని, అందులోని రాముడి గుణగణాలను ప్రశ్నిస్తూ 'రాహౌవన్' పేరిట వ్యంగ్య నాటకాన్ని ప్రదర్శించిన 8 మంది విద్యార్థులకు ఐఐటి- బాంబే భారీ జరిమానా విధించింది. ఈ ఏడాది మార్చి 31న పెర్ఫార్మింగ్ ఆర్ట్స్ ఫెస్టివల్ (పిఎఎఫ్)లో భాగంగా ఈ నాటకం ప్రదర్శించారు. అయితే ఈ నాటకం రాముడిని, రామాయణాన్ని కించపర్చేలా ఉందని సంఘ్ పరివార్‌కి చెందినవారు విద్యాసంస్థ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసి విద్యార్థులపై చర్యలకు ఒత్తిడి తెచ్చారు. ఆ ఒత్తిళ్లకు తలొగ్గిన అధికారులు నాటకం ప్రదర్శించిన విద్యార్థులకు జరిమానా విధించారు. గతంలో బెంగళూరు జైన్ విశ్వవిద్యాలయం, అస్సాంలోని బోడోలాండ్ విశ్వ విద్యాలయం వంటి చోట్ల కూడా ఇలాంటి సంఘటనలే జరిగాయి. ఒక కళారూపం ప్రదర్శించిన విద్యార్థులకు జరిమానా అంటేఅది భావప్రకటనా స్వేచ్ఛ అణచివేత అరాచకత్వానికి పరాకాష్ట. భావ ప్రకటనను నియంతృత్వంతో అంతం చేయాలని కంకణం కట్టుకుంది మోడీత్వ హిందూ సామ్రాజ్యవాదం.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

# మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదు

**అమలాపురం టౌన్ విశ్వంవాయిస్ న్యూస్ :** జిల్లా పోలీసు కార్యాలయం, డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, అమలాపురం. చట్టపరిధిలో ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం - జిల్లా ఎస్పి ఎస్. శ్రీధర ఐ.పి.ఎస్. జిల్లా పోలీసు "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ"(పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్స ల్ సిస్టం) కార్యక్రమానికి 14 ఫిర్యాదులు. సమస్యలను చట్టపరిధిలో సత్వరమే పరిష్కరించవలసిందిగా సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి సత్వర న్యాయం చేయవలసిందిగా ఎస్పి ఆదేశాలు జారీ చేశారు. "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ" పిర్యాదులపై తీసుకున్న చర్యలపై నిర్ణీత సమయంలో నివేదికను అందించాలని అధికారులకు సూచించిన జిల్లా ఎస్పి .నేటి పోలీసు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమానికి 14 ఫిర్యాదులు రాగా (మహిళలు-06 మరియు పురుషులు-08) వాటిలో సివిల్ వివాదాలు-03, ఇతర సమస్యలు సంబందించి-06, కుటుంబ కలహాలు-05, ఫిర్యాదులు అందినాయి. అందులో అమలాపురం సబ్ డివిజన్-03 ఫిర్యాదులు, కొత్తపేట సబ్ డివిజన్-08, రామచంద్రాపురం సబ్ డివిజన్-03 గా ఉన్నాయి. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ" కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పి ఎస్. శ్రీ ధర్ ఐ.పి.ఎస్., నేరుగా ఫిర్యదుదారుల నుండి అర్జీలను స్వీకరించి, అర్జీదారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించారు. కుటుంబ కలహాలు, భర్త/అత్తారింటి వేధింపులు, భూ వివాదాలు మరియు ఇతర సమస్యలపై ఫిర్యాదుదారులు ఎస్పీ ముందు స్వేచ్ఛగా విన్నవించుకోగా, వారి యొక్క సమస్యలపై ఎస్పి సానుకూలంగా స్పందించి, స్వీకరించి సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి సత్వర న్యాయం అందించేలా కృషి చేయాలని, బాధితులకు చట్ట పరిధిలో తక్షణ న్యాయం అందించేలా చర్యలు తీసుకోవాలని తెలియజేసారు. సత్ఫలితాలను ఇస్తున్న స్పీడి ట్రైల్ కేసులు పర్యవేక్షణ - ఎస్.పి. ఎస్.శ్రీధర్, ఐపిఎస్., అమలాపురం టౌన్ పోలీస్ స్టేషన్లొ రిపోర్ట్ అయిన కేసులో ముద్దాయికి . పి . ఒ.సి.ఎస్.ఒ.కోర్ట్, కాకినాడ వారు 15 సంవత్సరాలు జైలు శిక్ష మరియు 7 వేల రూపాయలు జరిమానా విధించినారు.

**జిల్లా ఎస్ పి ఎస్.శ్రీధర్**



అమలాపురం టౌన్ పోలీసు స్టేషన్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, కె.క్రిస్టోఫర్ తెలిపిన వివరాల ప్రకారం అమలాపురం టౌన్, మద్దాలవారిపేట నందు షెడ్యూల్ కులం కి చెందిన మైనర్ బాలిక పై ముద్దాయి అయిన కరెళ్ళ గణపతి బాలిక ఇంట్లో తల్లిదండ్రులు లేని సమయంలో సదరు బాలికకు మత్తు పానీయాలు ఇచ్చి బలవంతముగా అనుభవించినట్లు, సదరు విషయం తల్లితండ్రులకు చెప్పితే చంపేస్తాను అని బెదిరించినట్లు తరువాత కొద్ది రోజులకు బాలిక గర్భవతి అయినట్లు ఆ విషయం తల్లితండ్రులకు తెలిసి ది.వి. 02/04/2018 న పిర్యాదు ఇవ్వగా అమలాపురం టౌన్ పోలీస్ స్టేషన్లో నిందితుడు కరెళ్ళ గణపతి పై అప్పటి స్టేషన్ ఎస్.ఐ, జి. సురేంద్ర కేసు నమోదు చేయగా, అప్పటి ఎస్ సి/ఎస్ టి సెల్ డిఎస్పీ అయిన ఎం.వెంకటేశ్వర రావు దర్యాప్తు చేసి, ముద్దాయిని అరెస్ట్ చేసి రిమాండుకు పంపడం జరిగింది. స్పెషల్ కోర్ట్ ఫర్ స్పీడీ ట్రయిల్ అఫ్ ఆఫేన్సస్ అండర్ పి . ఒ.సి.ఎస్.ఒ.యాక్ట్-2012, తూర్పు గోదావరి జిల్లా, కాకినాడ వారు కోర్ట్ లో ట్రయిల్ జరుగగా, పిపి పితాని శ్రీనివాస రావు ప్రాసీక్యూషన్ తరుపు వాదనలు వినిపించగా, వాదోపవాదనల అనంతరం నేరం రుజువు కావడంతో జడ్జి కె.శ్రీదేవి నిందితుడుకి 15 సంవత్సరాలు జైలు శిక్ష మరియు 7 వేల రూపాయలు జరిమానా విధించినట్లు తెలిపారు. డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ ఎస్. శ్రీధర్ ఐపిఎస్ వారు మాట్లాడుతూ చిన్న పిల్లల పైన మరియు మహిళల పైన అఘాయిత్యాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని, చట్ట పరమైన చర్యలు కఠినముగా ఉంటాయి అని హెచ్చరించారు. ఈ కేసు దర్యాప్తులో కృషి చేసిన అప్పటి స్టేషన్ ఎస్., ,జి. సురేంద్రను, దర్యాప్తు అధికారి ఐన, డిఎస్పీ ఎం.వెంకటేశ్వర రావు ని మరియు ట్రయల్ నందు కృషి చేసిన సిబ్బందిని గౌరవ ఎస్పి ఎస్.శ్రీధర్, ఐపీఎస్ గారు అభినందించినారు. జిల్లా పోలీసులు స్కూల్ మరియు విద్యార్థిని విద్యార్థులకు వివిధ అంశాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం. డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, అమలాపురం ఎస్పీ యస్. శ్రీధర్ ఐ.పీ.ఎస్., వారి ఆదేశాల మేరకు అదనపు ఎస్పి ఎస్.ఖాదర్ బాషా పర్యవేక్షణలో జిల్లా పోలీసులు విద్యార్థిని విద్యార్థులకు వివిధ అంశాలపై జిల్లా వ్యాప్తముగా ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈమధ్య కాలంలో పసికందులపై మరియు మహిళలపై ఎక్కువగా అత్యాచారాలు జరుగుతున్నందున వారి భద్రతకు ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా జిల్లా పోలీసులు స్కూల్స్ మరియు కాలేజీలలో బాలికలకు గుడ్ టచ్ బాడ్ టచ్, మానవ అక్రమ రవాణా మరియు ఇతర అంశాల పై ప్రత్యేక అవగాహన కల్పించినారు. జిల్లా వ్యాప్తముగా గంజాయి, మత్తు మరియు మాదక ద్రవ్యాలు, ఆన్లైన్ గ్యాంబ్లింగ్ మోసాలు, క్యూఆర్ కోడ్ స్కానింగ్, కె . వై.సి.అప్డేట్ మోసాలు, లోన్ యాప్స్, ఫ్రాడ్ బ్యాంక్ కాల్స్, సోషల్ మీడియా ఆన్లైన్ మోసాలు గురించి అవగాహన కలిగి ఉండాలి అని, ఈ కార్యక్రమాల ద్వారా సోషల్ మీడియా వలన కలిగే పర్యవసానాలు వంటి క్లాస్ లు పిల్లలకు చెబితే పై సంఘటనలు నివారించవచ్చు అని తెలిపినారు.

**యానం నుండి నాన్-డ్యూటీ పెయిడ్ లిక్కర్ బాటిల్స్ తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్**


డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, అమలాపురం ఎస్పీ యస్. శ్రీధర్ ఐ.పీ.ఎస్., వారు మరియు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అదనపు ఎస్పి ఎస్.ఖాదర్ బాషా ఆదేశాల మేరకు నిన్నఅనగా ది. 23.06.2024 న అమలాపురం సబ్-డివిజన్ ముమ్మిడివరం పోలీసు స్టేషన్ పరిధిలో ఎన్ఫోర్స్మెంట్లో భాగంగా ముమ్మిడివరం పోలీస్ స్టేషన్ సబ్-ఇన్స్పెక్టర్ మరియు వారి సిబ్బంది అన్నంపల్లి టోల్గేటు వద్ద వాహనాల తనిఖీలు చేస్తూ ఒక వ్యక్తిని అరెస్ట్ చేసి అతని వద్ద తొమ్మిది (09) నాన్-డ్యూటీ పెయిడ్ లిక్కర్ బాటిల్స్ (ఖరీదు : రూ. 1104/-) సీజ్ చేసి ఒక కేసు నమోదు చేసినారు.

## స్వచ్ఛంద సేవకులకు ఇంటర్న్ షిప్ ఉత్తీర్ణత పత్రాల బహుకరణ



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** విద్యార్థి దశ నుండే సామాజిక సేవ పై అవగాహన కలిగి ఉంటే సమాజ అవసరాలు తీర్చవచ్చని రోటరీ ఇన్నర్ వీల్ పూర్వపు జిల్లా అధ్యక్షురాలు జి లక్ష్మీ శ్రీనివాస్ అన్నారు. ఆదివారం ఉదయం లాలాచెరువులోని స్వర్ణాంధ్ర వృద్ధాశ్రమ ప్రాంగణంలో జరిగిన ఇంటర్ షిప్ చేసిన విద్యార్థిని విద్యార్థులకు ఉత్తీర్ణతా పత్రాల అందించే కార్యక్రమంలో లక్ష్మీ శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా స్వర్ణాంధ్ర స్వచ్ఛంద సేవా సంస్థ అన్నదానం మహిళలకు కుట్టు మగ్గం లో శిక్షణలతో పాటు చదువుతున్న విద్యార్థులకు సమాజ సేవలో ఉచిత సర్టిఫికెట్ కోర్స్ అందించడం అభినందనీయమన్నారు. స్వర్ణాంధ్ర సేవా సంస్థ నిర్వాహకులు లయన్ డాక్టర్ గుబ్బల రాంబాబు మాట్లాడుతూ వాలంటీర్ ఇంటర్న్ షిప్ ఎడ్యుకేషన్ ప్రోగ్రాంలో భాగంగా శిక్షణ పొందిన లవ్లీ ప్రొఫెషనల్ యూనివర్సిటీ (పంజాబ్), చండీగర్ యూనివర్సిటీ, ఎస్ఆర్ఎం యూనివర్సిటీ విద్యార్థిని విద్యార్థులకు గత 15 రోజులుగా స్వచ్ఛంద సేవపై వాటి పనితీరుపై అవగాహన తరగతులు నిర్వహించమన్నారు. ఈ సందర్భంగా ఉత్తీర్ణతా పత్రాలను లక్ష్మీ శ్రీనివాస తో కలిసి రాంబాబు అందించారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ డిగ్రీ స్థాయిలో వివిధ కోర్సులలో చదువుకుంటున్న వారు సామాజిక సేవపై ఇంటర్న్ షిప్ కోర్సును స్వర్ణాంధ్ర సేవా సంస్థ ఉచిత రీతిన అందిస్తుందని ఇది అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉభయగోదావరి జిల్లాలకు చెందిన సుమారు 5000 మంది ఈ ప్రాజెక్టు ద్వారా శిక్షణ పొందారన్నారు. 2024 జనవరి నుంచి ఇప్పటివరకు సుమారు 380 మందికి ఈ శిక్షణ అందించామన్నారు. ఈ కార్యక్రమంలో ,విజయలక్ష్మి మేనేజర్ హరికృష్ణ, ఇలియాస్, సురేష్, బద్రి, జగదీష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టిడిపి యువ నేత మంద రాజేష్ పుట్టినరోజు వేడుకలు



అంబాజీపేట, **విశ్వం వాయిస్ న్యూస్ :** అంబాజీపేట మండలం కె. పెదపూడి గ్రామానికి చెందిన టిడిపి యువ నాయకుడు మందా రాజేష్ పుట్టినరోజు వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. పుల్లేటికుర్రు గ్రామంలోని ఎన్టీఆర్ యువసేన అధ్యక్షుడు వక్కలంక బుల్లియ్య ఇంటి వద్ద మందా రాజేష్ ను ఘనంగా సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో ఆయన ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ యువసేన అధ్యక్షుడు వక్కలంక బుల్లియ్య, కొల్లి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ కన్నమాంబ అమ్మవారి జాతర-ఊరేగింపు

### నిర్వహణ ఆలయ కమిటీ పెద్దలు మరియు స్థానికుల సమావేశం





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజమహేంద్రవరం టూ టౌన్ లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల స్థానిక ఆల్కాట్ తోట రామాలయం కమిటీ శెట్టిబలిజ సంఘం వారిచే రేపు శ్రీశ్రీశ్రీ కన్నమాంబ అమ్మవారి జాతర మరియు ఊరేగింపు నిర్వహణ సందర్భంగా ఈరోజు సాయంత్రం వారి ఏరియాలో రామాలయం వద్ద కమిటీ పెద్దలు మరియు స్థానికులతో రాజమహేంద్రవరం సౌత్ జోన్ డిఎస్పి ఎం. అంబికా ప్రసాద్, టూ టౌన్ లా అండ్ ఆర్డర్ ఇన్స్పెక్టర్ వి. శ్రీనివాస్ లు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. జాతర సందర్భంగా ఏ విధమైనటువంటి అశ్లీల కార్యక్రమాలు, అల్లర్లు జరగకుండా ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని, మెయిన్ రోడ్డు పై ఊరేగింపు వెళ్లే సమయంలో సాధారణ ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా జాగ్రత్త వహించాలని వారందరికీ సూచించడం జరిగింది. భక్తి శ్రద్ధలతో జరుపుకునే ఈ కార్యక్రమంలో దుష్టశక్తులు ఎవరన్నా అల్లర్లకు పాల్పడడం కానీ చట్ట వ్యతిరేకమైన చర్యలు చేయడం గాని చేస్తే వారిపై చట్ట ప్రకారం కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పడం జరిగింది.

## అరవాలమ్మకు మ్రొక్కులు చెల్లించుకున్న కూటమి నేతలు



**సీతానగరం, విశ్వంవాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం నల్లగొండ గ్రామస్తులు కూటమి విజయంతో అరవాలమ్మ అమ్మ వారికి తమ మ్రొక్కులు చెల్లించు కున్నారు. బొడ్డు పిలుపు బత్తుల గెలుపు అనే నినాదంతో బత్తుల బలరామ కృష్ణ భారీ మెజార్టీతో గెలుపొంది ప్రమాణ స్వీకారం చేసి వస్తున్న సందర్భంగా నల్లగొండ గ్రామస్తులుగా మేము అరవాలమ్మకు మ్రొక్కులు తీర్చుకుని గ్రామ ప్రజ లందరూ బోజనాలు ఏర్పాటు చేసుకున్నామని, బత్తుల బలరామ కృష్ణను, బొడ్డు వెంకటరమణ చౌదరిని చల్లగా చూడాలని ఆ తల్లిని కోరుకున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

### 101 కొబ్బరికాయలు కొట్టి మొక్కుబడి చెల్లించికున్న


## ఏలేశ్వరం టీడీపీ శ్రేణులు



**ఏలేశ్వరం విశ్వం వాయిస్ న్యూస్**

కాకినాడ జిల్లా ఏలేశ్వరం నగర పంచాయతీ పరిధిలో ఉన్న 14 వార్డులో కనక దుర్గమ్మ తల్లికి ప్రత్తిపాడు శాసన ఎమ్మెల్యే శ్రీమతి వరుపుల సత్యప్రభ రాజా మరియు రాష్ట్రంలో తెలుగు దేశం పార్టీ భారీ మెజారిటీతో విజయం సాధించినందుకు ముత్యాల రాజు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు దుర్గమ్మ తల్లికి 101 కొబ్బరి కాయలు కొట్టి మొక్కుబడి చెల్లించి కున్నారు.ఈ కార్యక్రమంలో ఏలేశ్వరం నగర పంచాయతీ పరిధిలో ఉన్న తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు మూది నారాయణ స్వామి,ఏలేశ్వరం టౌన్ తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్లు. పెంద్రా శ్రీను,రాయుడు చిన్న, యండగుండి నాగబాబు, అనంతరపు రాజు,కోనాల వెంకటరమణ,కిలారి రామచంద్రరావు,శంకాని బాబ్జి, మామిడి లలిత,బూరుల సత్తిబాబు,భారీ సంఖ్యలో 14 వార్డు మహిళలు,కార్యకర్తలు, కంచుబోయిన నాగేశ్వరావు, నందుకం సత్తిబాబు,నల్లల రాజు,యర్రా అప్పారావు,తెలుగుదేశం పార్టీ అభిమానులు పాల్గొని కేక్ కటింగ్ చేయడం జరిగింది.

## ధ్వంసం డ్రామాలు మానేయండి : టిడిపి నేతలు హితవు



**మండపేట విశ్వం వాయిస్ :** దారుణ పరాభవంతో ఏం చేయాలో పాలు పోనీ పరిస్థితుల్లో వున్న వైసిపి నాయకులు ప్రజల నుండి సానుభూతి కొట్టేయడానికి శిలా ఫలకాల ధ్వంసం డ్రామాలు ఆడుతున్నారనీ పట్టణ అధ్యక్షులు ఉంగరాల రాంబాబు, నియోజకవర్గ ఎస్ సి సెల్ అధ్యక్షులు మందపల్లి దొరబాబు, నియోజకవర్గ టి.ఎస్.టి.యు.సి. అధ్యక్షులు జొన్నపల్లి సూర్యారావు, 11 వ వార్డు ఇన్ ఛార్జ్ కొవ్వాడ అప్పన్నబాబు, చుండ్రు సోమరాజు లు ఆరోపించారు. మండపేటలో వారు మీడియా తో మాట్లాడుతూ ధ్వంసం చేయడం, కూల గొట్టడం ఇలాంటి సంస్కృతి వైసిపి నాయకులదే తప్పా తమది కాదన్నారు. ఇలాంటి దిగజారుడు రాజకీయాలు తమకు అవసరం లేదన్నారు. దారుణ ఓటమి అనంతరం ప్రజలకు ఎలా ముఖం చూపించాలో తెలియక ఇలా శిలా ఫలకాల ధ్వంసం డ్రామాలు ఆడుతున్నారని ఆరోపించారు. చేసిన తప్పులకు, పాపాలకు ప్రజలు తగిన శిక్ష వేసినా ఇప్పటికీ బుద్ధి తెచ్చుకోకపోవడం సిగ్గు చేటన్నారు. గడిచిన ఐదేళ్ల లో వైసిపి నాయకులు చేయని నేరాలు, దౌర్జన్యాలు లేవన్నారు. మండపేట నియోజకవర్గాన్ని రౌడీ రాజ్యాంగ మార్చి ఇష్టానుసారంగా రెచ్చిపోయారన్నారు. ఇప్పుడు ఆ ముద్రను కప్పి పుచ్చుకోవడానికి కొత్తగా వారే శిలా ఫలకాలు ధ్వంసం చేసి వాటిని కూటమి పై నెట్టాలని చూస్తున్నారన్నారు. ఎవరు ఎన్ని ప్రయత్నాలు చేసినా ఎవరి మనసు ఎలాంటిదో ప్రజలందరికీ తెలుసన్నారు. ఇప్పటికైనా వైసిపి నాయకులు ఇలాంటి సిగ్గుమాలిన పనులు మానుకోవాలని హితవు పలికారు.

## అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు ఫిర్యాదు



**కాకినాడ రూరల్, విశ్వంవాయిస్ న్యూస్:** మండలంలోని రమణయ్యపేట పంచాయితీ గైగోలుపాడు గ్రామంలో ఉన్న కృష్ణాలయానికి తూరంగిలో కుందూరు సుబ్బారావు అనే దాత ఇచ్చిన 30 సెంట్లు భూమి వివాదంపై సోమవారం స్పందనలో నూతన కలెక్టర్ షన్మోహన్ కు ఆలయ కమిటీ ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ ఆలయ భూమి ఆక్రమించి దానిలో రోడ్డు, డ్రైను, ప్రహరీ గోడ నిర్మాణాలు చేపడుతున్న రాఘవ రాజు, అలాగే తప్పుడు రికార్డులు సృష్టించడానికి సహకరించిన అధికారులు తదితరులపై చర్యలు తీసుకోవాలని ఈ ఫిర్యాదులో పేర్కొన్నారు. దశాబ్దాలుగా సాగు చేసుకుంటూ, భూమిశిస్తూ కడుతూ అనుభవిస్తున్నటువంటి భూమిని తమది కాదని వేరే వ్యక్తులను రంగంలో దించి తప్పుడు ధ్రువపత్రాలను సృష్టించి దేవాలయ భూమిని కాజేయాలని చూస్తున్న ఈ అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని కోరారు. గతంలో దీనిపై కలెక్టర్, రెవెన్యూ అధికారులకు కూడా ఫిర్యాదు చేసిన ఎలాంటి ఫలితం లేదని, అప్పటి ప్రభుత్వ నేతలు ఈ కబ్జాదారులతో కుమ్మక్కై ఈ భూమి వివాదాన్ని సాగుదీస్తూ ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ని కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన కలెక్టర్ వెంటనే సంబంధిత అధికారులను పిలిపించి ఈనెల 26వ తేదీన సర్వే చేయించి నివేదిక సమర్పించాలని ఆదేశించారు.


### జిత్ మోహన్ మిత్రకు ముఖేష్

## జీవితసాఫల్య పురస్కారం



రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:

ప్రముఖ గాయకుడు,నటుడు, న్యాయవాది శ్రీపాద జిత్ మోహన్ మిత్రకు అలనాటి అద్భుత గాయకుడు ముఖేష్ పేరుమీద జీవిత సాఫల్య పురస్కారం లభించింది.రావుఅండ్ రావు కళాపీఠం ఆధ్వర్యంలో గోకవరం బస్టాండ్ వద్ద ఉన్న జిత్ మోహన్ మిత్ర కళా వేదికలో జరిగిన సభలో ఈ పురస్కారాన్ని అందచేశారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన మాజీ ఎంపీలు ఉండవల్లి అరుణ్ కుమార్,జి.వి.హర్షకుమార్, మాట్లాడుతూ 73 ఏళ్ళుగా జిత్ మోహన్ మిత్ర నోట ముఖేష్ పాటలు వినిపిస్తున్నాయని అలాంటి గొప్ప గాయకుడి పేరున జీవిత సాఫల్య పురస్కారాన్ని మరో అద్భుత గాయకుడు జిత్ కు ఇవ్వడం సముచితంగా ఉందని అన్నారు.ఈ సందర్భంగా జిత్ మోహన్ మిత్రను అతిథుల చేతుల మీదుగా సత్కరించారు. దొండపాటి సత్యంబాబు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో నిర్వాహకులు పి.వి.ఎస్.కృష్ణారావు, సూరంపురెడ్డి తాతారావు ఆత్మీయ అతిథులుగా బి.సీతారామారావు, జె.శివప్రసాద్, వి.జగపతిరావు, రవీంద్రనాధ్ గిరి పాల్గొనగా ముద్రగడ ఏసుబాబు జ్యోతి ప్రకాశనం చేశారు. నూజిళ్ళ సూరిబాబు వ్యాఖ్యాతగా వ్యవహరించారు.




# బత్తుల బలరామకృష్ణ అనే నేను

## నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాను

### గామన్ బ్రిడ్జి నుండి గాదరాడ వరకు ఘన స్వాగతం

**కోరుకొండ, విశ్వం వాయిస్ :** ఇటీవల ఎన్నికల్లో అత్యధిక మెజారిటీ సాధించిన రాజానగరం నియోజకవర్గ శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ అసెంబ్లీలో బత్తుల బలరామకృష్ణ అనే నేను.... రాజానగరం నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని చేసిన ప్రతిజ్ఞ అనంతరం నియోజకవర్గానికి తిరిగి రావడంతో నాయకులు అభిమానులు కార్యకర్తలు పెద్ద ఎత్తున ఘనంగా స్వాగతం పలికారు. గామన్ బ్రిడ్జి నుండి బత్తుల స్వగ్రామం గాదరాడ వరకు ప్రజలు భారీ బైక్ ర్యాలీ భారీ గజమాలతో ఘన స్వాగతం పలుకుతూ పెద్ద ఎత్తున అభిమానాన్ని చాటుకున్నారు.



కోరుకొండ స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామికి బత్తుల ప్రత్యేక పూజలు నిర్వహించి వేద పండితులు మంత్రోచ్చారణలతో వేద ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం బత్తుల ప్రాత్రికేయులతో మాట్లాడుతూ రాజానగరం నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాల కట్టుబడి ఉంటానన్నారు.

వ్యవసాయంతో పాటు యువకులకు ఉపాధి కల్పనకు చిత్తశుద్ధితో పని చేస్తానన్నారు. తెలుగుదేశం పార్టీ రాజానగరం నియోజకవర్గ ఇన్చార్జ్ బొడ్డు వెంకట రమణ చౌదరి ఆధ్వర్యంలో బత్తుల బలరామకృష్ణను అభినందిస్తూ ఘనంగా సత్కరించారు. బత్తుల రాకతో ఊరు వాడ పెద్ద ఎత్తున సంబరాలు చేసుకుంటూ పలువురు బత్తులను ఘనంగా సత్కరిస్తూ అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు తెదేపా, భాజపా, జనసైనికులు వీర మహిళలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# వివిధ హోల్‌సేల్ షాపుల్లో విజిలెన్స్ అధికారులు దాడి

**రీజనల్ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు ఆధ్వర్యంలో విస్తృత తనిఖీలు**

**18 సంవత్సరాల లోపు వ్యక్తులకు పొగాకు ఉత్పత్తులను అమ్మడం చట్టరీత్యా నేరం**







అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ : నిషేధిత పొగాకు ఉత్పత్తుల అక్రమ విక్రయాలకు సంబంధించి విశ్వసనీయ సమాచారం మేరకు డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని సోమవారం అమలాపురం పట్టణములోని వివిధ ప్రాంతములలోని మూడు షాపుల పై విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు, రెవెన్యూ శాఖ, లీగల్ మెట్రోలజీ అధికారులు అండ్ కమర్షియల్ టాక్స్ అధికారులతో కలిపి సంయుక్తముగా తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విజిలెన్స్ అధికారులు పి ముత్యాలనాయుడు ఆధ్వర్యంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. 18 సంవత్సరాల లోపు యువకులకు పొగకు అమ్మడం చట్ట రీత్యా నేరం అని తెలిపారు. నిషేధిత పొగాకు అమ్మడం చట్టరీత్యా నేర మని తెలిపారు. అమలాపురం పట్టణములోని గొల్లగూడెం లోని రామకృష్ణ వీధిలో గల నిషిక ఎంటర్‌ప్రైజెస్ ను తనిఖీ చేయగా షాపు నందు ఏడు బ్రాండ్లకు చెందిన బ్రాండెడ్ కాని నిషేధిత సిగరెట్లు సుమారు రూ.14,33,600/ విలు వైన వాటిని స్వాదినపర్చుకొని, నిషేధిత పొగాకు ఉత్పత్తుల అక్రమ విక్రయాలు చేయుటచే షాపు యజమాని, సంబం ధిత వ్యక్తుల పై సిఒటిపిఎ యాక్ట్ 2003 క్రింద క్రిమినల్ కేసు నమోదు కొరకు అమలాపురం టౌన్ పోలీసు స్టేషన్‌కు అప్పగించారు. కాకినాడ జిల్లా తాళ్లరేవు కు చెందిననున్నా వెంకటబుచ్చిరాజు గుంటూరుకు చెందిన వెంకట్ అనే వ్యక్తి నుంచి సిగరెట్లను సేకరించి, తన అల్లుడు ఎస్.వి. ఆర్.ఎన్.ఎస్.సోభిత్ వారి ద్వారా నిషిక ఎంటర్‌ప్రైజెస్ వ్యాపార ప్రాంగణంలో ఉంచి రిటైల్‌గా స్థానిక వ్యాపారులకు విక్రయిస్తున్నాడు. సదరు షాపు నందు గల సిగరెట్ ప్యాకెట్ల పై చట్టబద్ధమైన వివరాలను ప్రకటించనందుకు లీగల్ మెట్రాలజీ అధికారులు ఎల్ ఎమ్ యాక్ట్-2009 క్రింద నమోదు చేసియున్నారు. అమలాపురం పట్టణములోని యర్రమిల్లి వారి వీధిలో గల వరలక్ష్మి జనరల్ మర్చంట్స్ ను తనిఖీ చేయగా సదరు షాపు నందు బ్రాండెడ్ కాని నిషేధిత సిగరెట్ ప్యాకెట్ల అయ్యిన హార్బర్ గోల్డ్, గోల్డ్ ఫిల్టర్, గోల్డ్ విమల్ మొదలగు నిషేధిత సిగరెట్ ప్యాకెట్లను గుర్తించి, రూ.1,09,200/- విలువైన మొత్తం 2,080 ప్యాకెట్ల బ్రాండెడ్ కాని నిషేధిత సిగరెట్ ప్యాకెట్లను స్వాదినపర్చుకొని, నిషేధిత పొగాకు ఉత్పత్తుల అక్రమ విక్రయాలు చేయుటచే షాపు యజమాని సంబంధిత వ్యక్తుల పై సి.ఒ.టి.పి.ఎ. యాక్ట్ 2003 క్రింద క్రిమినల్ కేసు నమోదు కొరకు అమలాపురం టౌన్ పోలీసుస్టేషన్‌కి అప్పగించారు. షాపు నందు గల సిగరెట్ ప్యాకెట్లపై చట్ట బద్ధమైన వివరాలను ప్రకటించనందుకు లీగల్ మెట్రాలజీ అధికారులు ఎల్.ఎమ్.యాక్ట్-2009 క్రింద రెండు కేసులు నమోదు చేసియున్నారు. జిఎస్‌టి కింద నమోదు చేసుకోలేదని, స్టాక్‌కు సంబంధించిన ఖాతాల పుస్తకాలు, కొనుగోలు అమ్మకాల బిల్లులను నిర్వహించడం లేదని జిఎస్‌టి అధికారులు గుర్తించారు. తదుపరి చర్యలు తీసుకొనబడుతుందని తెలిపారు. అమలాపురం పట్టణము లోని యర్రమిల్లి వారి వీధిలో గల శ్రీదేవి జనరల్ స్టోర్స్ ను తనిఖీ చేయగా షాపు నందు బ్రాండెడ్ కాని నిషేధిత సిగరెట్ ప్యాకెట్ల అయ్యిన పారిస్, హార్బర్ గోల్డ్, జి టి పి ఎల్ విమల్, జిటిపిఎల్ ఫిల్టర్, గోల్డ్ విమల్, వైట్ ఫ్లేక్, ద్వంద్వ, జారుమ్ బ్లాక్ మొదలగు నిషేధిత సిగరెట్ ప్యాకెట్లను గుర్తించి, రూ.1,98,730/- విలువైన మొత్తం 3,873 ప్యాకెట్ల బ్రాండెడ్ కాని నిషేధిత సిగరెట్ ప్యాకెట్లను స్వాదినపర్చుకొని, నిషేధిత పొగాకు ఉత్పత్తుల అక్రమ విక్రయాలు చేయుటచే షాపు యజమాని సంబంధిత వ్యక్తుల పై సి.ఒ.టి.పి.ఎ.యాక్ట్ 2003 క్రింద క్రిమినల్ కేసు నమోదు కొరకు అమలాపురం టౌన్ పోలీసు స్టేషన్ కు అప్పగించటమైనది. సదరు షాపు నందు గల సిగరెట్ ప్యాకెట్లపై చట్టబద్ధమైన వివరాలను ప్రకటించనందుకు లీగల్ మెట్రాలజీ అధికారులు ఎల్ .ఎమ్ యాక్ట్-2009 క్రింద రెండు కేసులు నమోదు చేసియున్నారు. ఈసందర్భముగా రీజనల్ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారి కె.ఎస్.ఎస్.వి సుబ్బారెడ్డి, ఐ.పి.ఎస్ మాట్లాడుతూ రాజమహేంద్రవరం రీజనల్ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ పరిధిలోని మూడు జిల్లాలలోని నిషేధిత సిగరెట్లను నిల్వ చేసిన, అమ్మకము చేసిన సదరు దుకాణలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం అని తెలిపారు. ఈతనిఖిలలో విజిలెన్స్ అధికారులు పి ముత్యాలు నాయుడు, శ్రీనివాస రెడ్డి, నాగ వెంకటరాజు, భార్గవ మహేష్, లక్ష్మీనారాయణ, నవీన్ కుమార్, జగన్నాధరెడ్డి, జీవా, లోవరాజు, వలీ, వీరబాబు కిషోర్ పాల్గొన్నారు.

## పట్టపగలు వెలుగుతున్న

# వీధి దీపాలు

**నగరంలో పలుచోట్ల సంబంధిత ఉద్యోగుల నిర్లక్ష్యం**

**ఉన్నత అధికారులు దృష్టి పెట్టాలి అని స్థానికులు అవేదన**





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** వీధి దీపాలు రాత్రి వేళలో వెలుతురును దారిని చూపడంలో సహాయ పడతాయి...కానీ పట్టపగలు కూడా అధికారుల నిర్లక్ష్యం వల్ల అనవర వ్యయంగా మారుతున్నది..అసలే విద్యుత్ చార్జీల పెంపు గత ప్రభుత్వాల నుంచి పెరగడం చూసాం, రాష్ట్ర విభజన తర్వాత విద్యుత్ వినియోగంలో వాటాల వంతు ఒక పక్క కొనుగోలు ఒక పక్క వుండగా ఇలా అనవసరంగా దీపాలు వెలగడం ప్రజలను విస్మయానికి గురిచేస్తోంది. ఇందుకు ఉదాహరణగా రాజమహేంద్రవరం నగరంలో వీరభద్రపురంలోని ఒక వీదిలో నిత్యం వీధి దీపాలు వెలుగుతూనే వున్నాయని స్థానికులు చెబుతున్నారు. ప్రభుత్వ విద్యుత్ శాఖ స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు నగరాలలోనే కాకుండా గ్రామీణ ప్రాంతాలలో కూడా కొన్ని చోట్ల ఇలాంటి నిర్లక్ష్య ధోరణి వుందని ప్రజలు చెబుతున్నారు. ఇకనైనా ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తమై విద్యుత్ వినియోగంలో నిర్లక్ష్యం వుండకుండా తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. కొత్తగా ఏర్పడ్డ ప్రభుత్వం పాలనతో పాటు ఇలాంటి నిర్లక్ష్య సంభందిత అధికారుల తీరును గమనించి సక్రమ మార్గంలో నడిపిస్తారని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

# నిజాయితీ గల అధికారిని విధులు నుంచి తొలగించడం అన్యాయం

**పి.వి సునీల్ కుమార్ ఐ.పీ.ఎస్ కి పోస్టింగ్ ఇవ్వాలి**
**అధికారులు ఈ విషయం పునరాలోచన చెయ్యాలి**
**అంబేద్కర్ ఇండియా మిషన్ డిమాండ్**

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** స్థానిక గోకవరం బస్టాండ్ దగ్గర అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ ఇండియా మిషన్ నగర ఉపాధ్యక్షుడు దొడ్డ నాగరాజు, సీహెచ్.రమణ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఇండియా మిషన్ అధ్యక్షులు మాన్యశ్రీ పి.వి.సునిల్ కుమార్ ఐపీఎస్ వారికి మద్దతుగా గోకవరం బస్ స్టాండ్ వద్ద డాక్టర్ బీ అర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. దొడ్డ నాగరాజు మాట్లాడుతూ మాన్యశ్రీ పి.వి సునీల్ కుమార్ వారికి మంచి




ఉన్నతమైన పదవిని ఇవ్వాలని, సముచిత స్థానం కల్పించాలి అని,తన కర్తవ్యాన్ని నిజాయితీగా నిర్వహిస్తూ...జన్మించిన జాతి ఇంకా వివక్షతకు గురి అవుతుందని, దళితులు హక్కులు అభివృద్ధి కోసం నిరంతరం పోరాడే ఒక నిజాయితీ గల అధికారిని విధులు నుంచి తొలగించడం చాలా అన్యాయమని వెంటనే ప్రభుత్వం ఈ నిర్ణయం పై పునరాలోచించి పి.వి.సునిల్ కుమార్ కి పోస్టింగ్ ఇవ్వాలని ఆకాక్షించారు.సునీల్ కుమార్ తో నిరంతరం ఆయన వెంట ఉంటామని యువత మహిళలు నినాదాలు పలికారు. ఈ కార్యక్రమంలో సీనియర్ దళిత నాయకులు ఏఐఎం నాయకులు,విజయ భాస్కర్,నగర ఏ ఐ ఎం యాకోబు ,తదితర మహిళులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శిధిలావస్థలో అర్బన్ పిఎస్‌సి

# వినియోగంలోనికి రాని నూతన భవనం




**ఏలేశ్వరం, విశ్వం వాయిస్ :** స్థానిక దెబ్బల పాలెం వద్ద అర్బన్ హెల్త్ సెంటర్ శిధిలావస్థలో ఉన్న భవనంలోనే ఏలేశ్వరం అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నిర్వహిస్తున్నారు. 2021 సంవత్సరంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నుండి ఏలేశ్వరం పట్టణానికి అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంగా ఏర్పడింది. అప్పటినుండి ఆరోగ్య కేంద్రం శిధిలవైపోవడానికి సిద్ధంగా ఉన్న భవనాల్లోనే నిర్వహిస్తున్నారు. 2021 సంవత్సరంలో అర్బన్ హెల్త్ సెంటర్ కు రూ 80 లక్షలు బడ్జెట్ తో నూతన భవనాల నిర్మాణానికి శంకుస్థాపన అయితే చేశారు. 2024 ఎన్నికలకు ముందు హడావిడిగా భవనాన్ని అయితే ప్రారంభించారు. కానీ ఇప్పటివరకు ఆ భవనాన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నిర్వహణకు పూర్తిస్థాయిలో అందుబాటులోనికి తీసుకురాలేదు. దీనిపై అధికారులు, ప్రభుత్వం, నాయకులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని నూతన భవనంలో వైద్య సేవలు అందించే విధంగా చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుకుంటున్నారు.



# మహనీయుల స్ఫూర్తితో యువత ముందుకు సాగాలి

**డాక్టర్ ఎపిజే అబ్దుల్ కలామ్ విదేశీ విద్య పథకానికి నామకరణం చేయడం హర్షం**

**సామాజిక సేవకుడు యాంకర్ చోటు,డైరెక్టర్ ఎస్‌పి గంగిరెడ్డి**

**విద్యార్థినులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళి**

రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్: విద్యార్థులకు ప్రభుత్వాలు అమలు చేసే పథకాలకు మహనీయుల పేర్లు పెడితే వారి గురించి తెలుసుకునేందుకు అవకాశం కలగడంతో పాటు అటువంటి మహనీయుల స్ఫూర్తితో ముందుకు సాగడానికి అవకాశం కలుగుతుందని ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ ఎస్‌పి గంగిరెడ్డి, అన్నారు.రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం జగనన్న విదేశీ విద్య పథకం పేరును డాక్టర్ ఎపిజే అబ్దుల్ కలామ్ విదేశీ విద్య పథకంగా పేరు మార్చడం పట్ల ఆదిత్య విద్యాసంస్థల యాజమాన్యం హర్షాతిరేకాలు వ్యక్తం చేసింది. మైనార్టీ శాఖా మంత్రి ఎంఎన్‌డి ఫరూక్ ప్రకటనపై హర్షం వ్యక్తం చేస్తూ స్థానిక నందం గనిరాజు జంక్షన్‌లో ఉన్న అబ్దుల్ కలామ్ విగ్రహానికి గంగిరెడ్డితో పాటు ముఖ్య అతిథిగా విచ్చేసిన సామాజిక సేవకుడు, యాంకర్ చోటు, ఆదిత్య ఎన్ఎస్-ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ జివిఎస్ నాగేశ్వరరావు పలువురు విద్యార్థినులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.వారు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులకు ఇది శుభదినమన్నారు. నిరంతరం విద్యార్థుల సంక్షేమాన్ని కాంక్షిస్తే అబ్దుల్ కలామ్ పేరుతో విదేశీ విద్య పథకాన్ని అమలు చేయడం అభినందనీయమన్నారు. కలామ్ పేరుకు సార్ధకత చేకూరేలా విదేశీ విద్య పథకానికి ఆయన పేరు పెట్టడం గర్వకారణమని పేర్కొన్నారు. నాయకుల మంచితనం, రాజనీతిజ్ఞత ఇటువంటి మహనీయుల పేర్లకు సార్ధకత చేకూర్చినప్పుడే తెలుస్తాయన్నారు. ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలను గతంలో మంత్రిగా ఎన్ఎండి ఫరూక్ ప్రారంభించిన




విషయాన్ని గుర్తు చేసారు. రాజమహేంద్రవరంలో చోటు తొలిసారిగా కలామ్ విగ్రహాన్ని స్థాపించి ఆయన జయంతి, వర్ధంతి కార్యక్రమాలు చేస్తున్నారని కొనియాడారు.

### ప్రభుత్వ రాయితీ వరి విత్తనాల

# విక్రయం ప్రారంభం



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** వ్యవసాయ ఉత్పత్తిని పెంచడంలో విత్తనం ఒక కీలకమైన వనరు. ఇతర వనరుల పనితీరు, సామర్థ్యం విత్తనాల నాణ్యతపై ఆధారపడి ఉంటుంది. అధిక దిగుబడి సాధించడంలో ధృవీకృత, నాణ్యమైన విత్తనం ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. పంట ఉత్పత్తి, ఉత్పాదకతను పెంచడానికి రైతులకు నాణ్యమైన విత్తనాలను సరఫరా చేయడం చాలా ముఖ్యమైన అంశం. ధృవీకృత, నాణ్యమైన విత్తనాలను ప్రతీ ఏటా రైతులకు రాయితీతో విక్రయించడం గాని ఉచితంగా అందించడం గాని ప్రభుత్వాల బాధ్యత. ఈ నేపథ్యంలో కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలంలోని రైతు భరోసా కేంద్రాల వద్ద ప్రభుత్వ రాయితీ వరి విత్తనాల విక్రయం సోమవారం ప్రారంభం అయ్యింది. మండలం మెత్తం మీద 16 సచివాలయాలకు 16 రైతు భరోసా కేంద్రాలు ఉండగా కత్తిపూడి, శంఖవరం, నెల్లిపూడి, మండపం, గొంధి కొత్తపల్లి గ్రామాల్లోని రైతు భరోసా కేంద్రాల్లోనూ కలపి ప్రస్తుతానికి 45 క్వింటాళ్ల (450 కేజీల) ఆర్.జి.ఎల్ - 2537 రకం వరి విత్తనాలు రాయితీపై అమ్మకానికి సిద్ధంగా ఉన్నాయి. 30 కేజీల పరిమాణంతో ఉన్న ఒక్కో వరి విత్తన బస్తా ప్రభుత్వ ధర రూ. 1,104 గా ఉంది. ఇటువంటివి 133 బస్తాలను తొలి విడతగా మండలానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం సరఫరా చేసింది. వీటిని శంఖవరం, కత్తిపూడి, నెల్లిపూడి, మండపం, గొంధి కొత్తపల్లి గ్రామాల్లోని రైతు భరోసా కేంద్రాల్లో ఒక్కో రైతు భరోసా కేంద్రానికి 30 బస్తాల చొప్పున విక్రయానికి సిద్ధం చేసారు. ఒక్కో కేజీ వరి విత్తన కొనుగోలుపై రూ. 5 రాయితీని ప్రభుత్వం ఇస్తోంది. ఈ విధంగా ఒక్కో అసలు, కౌలు రైతుకు గరిష్టంగా కేవలం 30 కేజీల ఒక్కో బస్తాను రూ. 150 రాయితీపై రూ. 954 లకు విక్రయిస్తున్నారు. ఇవి గాక కత్తిపూడి రైతులు ముందుగా ప్రత్యేకంగా కోరడంతో వారి కోసం అదనంగా 2 క్వింటాళ్ల (200) కేజీల సాంబమసూరి వరి విత్తనాలను సిద్ధం చేసారు. ఈ వరి విత్తన శుద్ధిని కూడా మండల వ్యవసాయశాఖ అధికారి పడాల గాంధీ ఆధ్వర్యంలో అప్పటి కప్పుడు రైతుల ముంగిట సిబ్బంది ప్రయోగాత్మకంగా చేసి చూపిస్తున్నారు. కేజీల లెక్కన విడి విడిగా గాకుండా కేవలం బస్తాల లెక్కన మాత్రమే విక్రయించే ఈ వరి రాయితీ విత్తనాలను ఆయా రైతు భరోసా కేంద్రాల్లో గ్రామ వ్యవసాయ సహాయకులను నేరుగా సంప్రదించి నగదు రూపంలో గాని, ఫోన్ పే ద్వారా వెల చెల్లించి కొనుగోలు చేయవచ్చు. అయితే ఈ ఐదు గ్రామాల్లోని రైతు భరోసా కేంద్రాల్లోనూ వరి విత్తనాల విక్రయాలను మండల వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వం తరఫున ప్రత్తిపాడు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత పర్వత సురేష్ సోమవారం ఉదయం లాంఛనంగా ప్రారంభించారు.

ప్రభుత్వ అధికారిక కార్యక్రమం గనక ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ పంపిణీ చేయాల్సి ఉందని, అయితే ఈ నెల 30 తర్వాత శుభ ముహూర్తంలో ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొంటారని, ఈ లోపున రైతులకు విత్తనాల పంపిణీ ఆలస్యం కాకూడదనే సదుద్దేశంతో అంతవరకూ నన్ను పంపిణీ చేయమని ఆదేశించారని ఈ సందర్భంగా పర్వత సురేష్ వెల్లడించారు. అవసరమైన రైతులు అందరూ రాయితీ వరి విత్తనాలను వినియోగించు కోవాలని వ్యవసాయ అధికారి అధికారి పడాల గాంధీ రైతులకు పిలుపును ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిఎన్.టి.యు.సి. కార్యదర్శి వెన్నా ఈశ్వరుడు (శివ), నియోజకవర్గం తెలుగు (దేశం పార్టీ) యువత అధ్యక్షుడు కీర్తి సుభాష్, మండల పార్టీ అధ్యక్షుడు బద్ది రామారావు, మండల వ్యవసాయ శాఖ ఏ.ఈ.ఓ. సలీం, సిబ్బంది ప్రభాస్, చిన్న, వికాస్, విలియం, శ్యాం, క్రాంతి, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు, మహిళలు పాల్గొన్నారు.

### భౌ వావ్ పెట్ షాప్ బ్రాంచ్ ఘనంగా

# ప్రముఖులు చేతుల మీదుగా ప్రారంభం

**రాజమండ్రిలో ఏవి అప్పారావు రోడ్ మూడో బ్రాంచ్**



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** స్థానిక ఏవి అప్పారావురోడ్ లో భౌ వావ్ పెట్ షాప్, స్పా బ్రాంచ్‌ను ఆదివారం ఉదయం ప్రారంభించారు. యువ వ్యాపారవేత్త తరుణ్ కలిం నేతృత్వంలో స్థానిక జాంపేట అజాద్ చౌక్ సెంటర్ లో నిర్వహిస్తున్న బౌ వావ్ పెట్ షాప్, స్పా సేవలను విస్తరిస్తూ ఎవి అప్పారావు రోడ్డులో ఏర్పాటు చేసిన బ్రాంచిని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్(వాసు) ప్రారంభించారు. వివిధ విభాగాలను మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ మేడపాటి షర్మిలరెడ్డిలు ప్రారంభించారు. మాజీ ఎమ్మెల్యే, రుడా మాజీ ఛైర్మన్ రౌతు సూర్యప్రకాశరావు, డిసిసి ఛైర్మన్ ఆకుల వీర్రాజు, గుడా మాజీ ఛైర్మన్ గన్ని కృష్ణ, అల్ షమీ గ్రూప్ ఛైర్మన్ ఎండి అబ్దుల్లా, జాంపేట బ్యాంక్ ఛైర్మన్ బొమ్మన జయకుమార్, మాజీ కార్పొరేటర్‌లు గొర్రెల సురేష్, కోసూరి చండీప్రియ, బిసిఎన్ చానల్ ఎండి పంతం కొండలరావు, వైఎస్సార్ టియుసి నాయకులు అడపా వెంకటరమణ(గెడ్డం రమణ), కాపు సంఘం నాయకులు వక్కపాటి మురళి, వైసిపి నాయకులు అడపా అనిల్, తగరం సోము తదితరులు పాల్గొని బౌ వావ్ అధినేతలు బుల్లిరాజు కలిం, తరుణ్ కలిం లకు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా తరుణ్ మాట్లాడుతూ పెట్ డాగ్, పెట్ కేట్ లకు సంబందించి అన్ని ఉత్పత్తులు ఇక్కడ లభ్యం అవుతాయని తెలిపారు. అలాగే గ్రూమింగ్ సేవలను అందజేస్తున్నామనీ అన్నారు. తమ నూతన బ్రాంచి ప్రారంభించడంతో పాటు జిల్లాలోనే తొలిసారిగా తమ బ్రాంచిలోనే బౌలర్స్ కొత్త ఫుడ్ ప్రొడక్ట్ ను మార్కెట్లోకి విడుదల చేయడం జరిగిందని తెలిపారు. ఔత్సాహికులు ముందుకు వస్తే బౌ వావ్ గ్రూమింగ్ ప్రాంచైజీ ఇస్తామని తెలిపారు. తమ వద్ద అత్యున్నత శిక్షణ గల స్టాఫ్ ఉన్నట్లు వెల్లడించారు.

### అన్ని రంగాలలో జిల్లాను పురోగామిగా నిలిపేందుకు

# అందరి సమిష్టి భాగస్వామ్యంతో కృషి చేస్తాను

**కాకినాడ జిల్లా నూతన కలెక్టర్ సగిలి షన్మోహన్**



**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా కలెక్టర్ గా నియమితులైన సగిలి షన్మోహన్ సోమవారం ఉదయం కలెక్టరేట్ లోని తమ ఛాంబర్ లో పదవీ భాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా హాజరైన మీడియా ప్రతినిధులతో ఆయన మాట్లాడుతూ పుష్కలమైన వనరులుతో ప్రగతి శీల జిల్లాగా కాకినాడ జిల్లాకు రాష్ట్రంలో మంచి గుర్తింపు ఉందని, జిల్లా విశిష్టతల గురించి తనకు ముందు పనిచేసిన జిల్లా కలెక్టర్ల ద్వారా తెలుసుకున్నానని అన్నారు. ఘనమైన చారిత్రక నేపద్యం కలిగిన కాకినాడ జిల్లా స్వరూపం, స్థితిగతులపై సమగ్ర అవగాహన సత్వరం అవగాహన పెంపొందించుకుని సత్వరాభివృద్ధికి సమగ్ర కార్యాచరణ చేపడతామని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల లబ్ది అర్హులైన వారందరికీ అందిస్తూ, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు కృషి చేస్తానన్నారు. జిల్లాను ప్రగతి పథంలో ముందుకు నడిపించేందుకు ప్రజలందరి సహకారాన్ని, భాగస్వామ్యాన్ని ఆయన ఈ సందర్భంగా కోరారు. అనంతరం కలెక్టరేట్ ప్రజా ఫిర్యాదుల పరిష్కార సమావేశ హాలులో జిల్లా కలెక్టర్ షన్మోహన్ వివిధ శాఖల అధికారులను కలిసి వారి పరిచయం, వారివారి శాఖల ద్వారా అమలౌతున్న కార్యక్రమ వివరాలను తెలుసుకున్నారు. జనరంజకమైన సమర్ధ పాలన, సేవలు సజావుగా ప్రజలకు అందించేందకు అధికారులు అందరూ సమన్వయంతో సమిష్టిగా పనిచేయాలని కోరారు. సంక్లిష్టమైన, వివాదస్పదమైన ఎటువంటి అంశాలు ఎదురైనా తప్పని సరిగా ముందు తనకు తెలియజేయాలని, తగు పరిష్కారంతో వారికి అండగా నిలుస్తాని, వత్తిడులు, ప్రలోభాలకు లోనై తప్పుచేస్తే ఉపేక్షించనని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. ప్రజలకు సేవలు అందించేందుకు ఎల్లవేళలా సంసిద్ధంగా అందుబాటులో ఉండాలని, ప్రధాన కార్యస్థానం విడిచి వెళ్లేపుడు తప్పని సరిగా తనకు తెలియజేయాలన్నారు. తదుపరి ఆయన వివేకానంద సమావేశ హాలులో నిర్వహించిన జిల్లా స్థాయి ప్రజా పిర్యాధుల పరిష్కార వ్యవస్థ ద్వారా ప్రజల నుండి వివిధ సమస్యలకు పరిష్కారం కోరుతూ సమర్పించిన అర్జీలను స్వీకరించారు. అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ, వాటిపై సమగ్రమైన సత్వర పరిష్కారాలను ప్రజలకు అదించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా రెవెన్యూ అధికారి డా.కె.తిప్పేనాయక్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

### జిల్లా పరిషత్ కార్యాలయం నందు డయేరియా వ్యతిరేక

# మాసోత్సవంపై అవగాహన సదస్సు



**సీతానగరం ,విశ్వం వాయిస్ న్యూస్ :** సీతానగరం, మండల కేంద్రం జిల్లా పరిషత్ కార్యాలయం నందు ఎంపీడీవో కృష్ణ ప్రసాద్ అధ్యక్షతన డయేరియా వ్యతిరేక మాసోత్సవం పై పంచాయతీ కార్యదర్శులకు,ఏఎన్ఎం లకు,మండల వైద్య సిబ్బందికి అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కృష్ణ ప్రసాద్ మరియు మండల వైద్యాధికారులు ఎన్. రాజు,చైతన్య అతిసార వ్యాధిని దూరంగా తరిమేందుకు,పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని దోమలు వలన సీజనల్ వ్యాధులు ప్రబలకుండా మురుగునీరు నిల్వ లేకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు జూలై మొదటి తేదీ నుండి ఆగస్టు 31 వరకు డయేరియా పై అవగాహన కార్యక్రమాలు మండల ప్రజలకు ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు తెలియజేయడం జరుగుతుందని అన్నారు. మండలంలో గల ప్రతి వాటర్ ట్యాంకును 15 రోజులకు ఒకసారి శుభ్రపరచాలని ప్రతి వాటర్ ట్యాంక్ నందు బ్లీచింగ్ జల్లాలని పంచాయతీ కార్యదర్శులకు మండల అధికారులు ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు హెల్త్ సూపర్వైజర్లు,ఏఎన్ఎంలు,పంచాయతీ కార్యదర్శులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

### ఖరీఫ్ సీజన్‌కు

# వరి విత్తనాలు పంపిణీ సిద్ధం



**ఏలేశ్వరం, విశ్వంవాయిస్ న్యూస్ :** రైతులకు ఖరీఫ్ సీజన్లో నాటుకు నేందుకు నాణ్యమైన వరి విత్తనాలు సిద్ధంగా ఉన్నాయని ఏలేశ్వరం మండల అగ్రికల్చర్ ఆఫీసర్ బి. జ్యోతి తెలిపారు. మండలం లోని ఏలేశ్వరం అర్బన్, సి. రాయవరం, రమనయ్యపేట, మర్రివీడు, జె.అన్నవరం, తూర్పు లక్ష్మీపురం, తిరుమాలి, ఎర్రవరం1,2, పెద్దనాపల్లి-1,2 రైతు భరోసా కేంద్రంలలో ప్రత్తిపాడు శాసన సభ్యులు వరుపుల సత్యప్రభ రాజా ఆదేశాలను అనుసరించి ఈ ఖరీఫ్ 2024 సీజన్ కు గాను వరి విత్తనాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఆమె తెలిపారు.ప్రభుత్వం నిర్ణయించిన విధంగా ఒక కేజీ వరి విత్తనానికి రూ. 5/- సబ్సిడీ తో నాణ్యమైన విత్తనాలను వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు అందించడం జరుగుతుందని, రైతులు విత్తనాలను ఎక్కడ కొనుగోలు చేసిన మొదటిగా మొలక శాతంను పరీక్షించుకోవాలని తెలిపారు. విత్తనాలు కావలసిన రైతులు తమ గ్రామాల్లోని రైతు భరోసా కేంద్రానికి వెళ్లి తీసుకోవచ్చని తెలిపారు. విత్తనాలు నారు పోసుకునే ముందు తప్పనిసరిగా విత్తన శుద్ధి చేసుకోవాలని విత్తన శుద్ధి మందులు రైతు భరోసా కేంద్రాల్లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు అలమండ చలమయ్య, మూది.నారాయణ స్వామి, పలివెల శ్రీనివాసు, అన్ని గ్రామాల సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, గ్రామ నాయకులు రైతు భరోసా కేంద్ర సిబ్బంది అధిక మొత్తంలో రైతులు పాల్గొనడం జరిగింది.

### కూటమి నేతల ఆధ్వర్యంలో


# తొర్రిగడ్డ కాలువ పూడిక తీత



**సీతానగరం, విశ్వంవాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం పురుషోత్తపట్నం లోని తొర్రి గడ్డ కాలువ నుండి జూలై ఒకటవ తారీఖున పంట పొలాలకు నీరు విడుదల చేయుటకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో టిడిపి జనసేన కూటమి నాయకుల ఆధ్వర్యంలో రామచంద్రపురం దగ్గర తూర్పు కాలవ మరియు సీతానగరం వైపునకు వెళ్లే కాలువకు ప్రోక్లైన్ సహాయంతో పూడిక తీయడం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గారపాటి వెంకట్రావు, మండ రాంబాబు, షేక్ మీరా షరీఫ్, చెరుకూరి వీరబాబు, సంగాన చిన్నపోసియ్య ,కృష్ణ చైతన్య, చెరుకూరి వీర్రాజు, మట్టా వెంకటేశ్వరరావు, కాండ్రేగుల పో, సత్తిబాబు ,చుండ్రు ప్రసాద్, గుర్రం ఉదయభాస్కర్, దొరాజి, రామకృష్ణ ,కాండ్రు వీరన్న, మరియు టిడిపి ,జనసేన నాయకులు పాల్గొన్నారు.

### కెజిబివి పాఠశాలకు సిఎం, డిప్యూటీ సిఎం

# చిత్రపటాలు అందజేత



**ఎటపాక , విశ్వంవాయిస్ న్యూస్ :** అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో, ప్రభుత్వ కార్యక్రమాల్లో సిఎం, డిప్యూటీ సిఎం ఇరువురు ఫొటోలను ఏర్పాటు చేయాల్సిందిగా సీఎం చంద్రబాబు నాయుడు ఇటీవల ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు ఎటపాక మండల కేంద్రంలోని కెజిబివి పాఠశాలకు సోమవారం రాష్ట్ర సిఎం నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం కొణిదెల పవన్ కళ్యాణ్ చిత్రపటాలను టిడిపి సీనియర్ నాయకులు పాటి.చలపతిరావు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కెజిబివి పాఠశాల ఉపాధ్యాయులు, తెలుగు యువత డివిజన్ నాయకులు పాటి సంపత్, ఐటిడిపి క్లస్టర్ ఇంచార్జ బాచినేని శ్రీకాంత్, టిడిపి సీనియర్ నాయకులు సరిహద్దు వెంకన్న, దుద్దుకూరు రాము, దాడి ప్రవీణ్, పాలడుగు నవీన్, సద్దెనపు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

### జిల్లా కలెక్టర్ బాధ్యతల నుంచి

# మాధవీలత రిలీవ్

**జాయింట్ కలెక్టర్ ఎన్ తేజ్ భరత్ కు బాధ్యతల అప్పగింత**

**టీం తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ గా విధుల నిర్వహణలో సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు**

**బంగారు కొండ కార్యక్రమం ఒక మధురానుభూతి : కలెక్టర్ మాధవీలత**



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** తూర్పు గోదావరి జిల్లాకు నూతన కలెక్టర్‌గా పి. ప్రశాంతి నియమిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేయడంతో జిల్లా కలెక్టర్ బాధ్యత లను జాయింట్ కలెక్టర్ ఎన్ తేజ్ భరత్ కి అప్పగించి బాధ్యతల నుంచి రిలీవ్ కావడం జరిగిందని జిల్లా కలెక్టర్ డా కె మాధవీలత తెలియ చేశారు. జిల్లాల పునర్వ్యవస్థీకరణలో భాగంగా కొత్తగా ఏర్పడిన తూర్పు పశ్చిమ గోదావరి జిల్లా లను కలు పుతూ ఏర్పాటు చేసిన తూర్పు గోదావరి జిల్లాకు తొలి కలెక్టర్‌గా 2022 ఏప్రియల్ 4 వ బాధ్యతలు స్వీకరించి 26 నెలలుకు పైగా జిల్లాకు సేవలం దించడంలో సహకరించిన సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, జాయింట్ కలెక్టర్, ఆర్ ఎంసి కమీషనర్, సబ్ కలెక్టర్, జిల్లా అధికారులు, ఆర్‌డీవోలు, మండల, పురపాలక సంఘాల అధికారులు, సిబ్బంది ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియ జేస్తున్నట్లు మాధవీలత తెలిపారు. సాంస్కృతిక రాజధానిగా ప్రసిద్ధి చెందిన తూర్పు గోదావరి జిల్లాలో విధుల నిర్వహణ పరంగా ఈ రెండేళ్ల కాలం తనకు ఎంతో సంతృప్తి ఇచ్చిందని ఆమె పేర్కొన్నారు. ఈ రెండేళ్ళ జిల్లాలో పనిచేసిన కాలం ఒక ప్రత్యేక అనుభూతిని కలుగ చేసిందని పేర్కొన్నారు. ప్రజా ప్రతినిధులు, మీడియా, ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు ఇచ్చిన సహకారం తోడ్పాటు పట్ల కల్ భౌగోళికంగా, సామాజికంగా, ఆర్థికంగా, సాంస్కృతిక రాజధానిగా కీలకప్రాంతమైన తూర్పు గోదావరి జిల్లాకు తొలి కలెక్టర్‌గా చేరిన దగ్గరి నుంచి తమదైన శైలిలో పనిచేస్తూ అనతి కాలం లోనే ప్రజా కలెక్టర్‌గా గుర్తింపు సాధించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఎప్పుడూ ముందుండే వారు. ప్రజలు తమ సమస్యను చెప్పుకునేందుకు ఎవరు ఎప్పుడు వచ్చినా చిరునవ్వుతో పలకరించి.. సావధానంగా విని అప్పటికప్పుడు పరిష్కారానికి సంబంధిత అధికారులకు మార్గనిర్దేశనం చేసే వారు. దివ్యాంగుల విషయములో వారి వద్దకే వొచ్చి సమస్య విని సమస్య పరిష్కారం కోసం అవసరమైన చర్యలు తీసుకోవడం, క్షేత్ర స్థాయిలో అధికారులకి ఆదేశాలు జారీ చెయ్యడం ఆమె ప్రత్యేకత. గౌరవ రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి, ప్రధానమంత్రి, కేంద్ర మంత్రులు, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి, న్యాయ మూర్తులతో పాటు ఇతర ప్రము ఖల పర్యటనల సందర్భంలో సమర్థవంతంగా ప్రోటో కాల్ నిర్వ హణ, అతిథ్యం అందచెయ్య డంలో తనదైన ముద్ర వెయ్యడం జరిగింది. నూతనంగా జిల్లా ఏర్పాటు నేపథ్యంలో ఎన్నో సవాళ్లను సమ ర్థవంతంగా ఎదుర్కొని సమర్ధవంతమైన మహిళా అధికారిగా పనిచేస్తూ అటు ప్రజా ప్రతినిధులు, అధికారులతో సమన్వయం, సమీక్షా సమావేశాల ఏర్పాట్లు ఇలా ప్రతి విషయంలోనూ సూక్ష్మ ప్రణా ళికతో పనిచేసి తనదైన ముద్ర వెయ్యడం జరిగింది. ముఖ్యంగా అకాల వర్షాలు, గోదావరికి వరదలు సమయంలో ముందస్తు కార్యాచరణ, జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా ఆస్తి ప్రాణనష్టం లేకుండా అందరూ సమన్వయంతో పని చెయ్యడం మరొక చక్కటి అనుభూతిని ఇచ్చిందన్నారు ఆయా కార్యక్రమాలను విజయవంతం చేసి ప్రముఖుల మన్ననలు పొందారు. సమావేశాల నిర్వహణకు కలెక్టరు క్యాంపు కార్యాలయం వద్ద ప్రత్యేక సమావేశ మందిరం నిర్మించి కలెక్టర్ గా ప్రత్యేకత సాధించారు. బంగారుకొండ చిన్నారుల ఆరోగ్యం పాలిట కొంగు బంగారం పోషకాహారం లోపం, సరైన ఎదుగుదల లేని 5 ఏళ్ల లోపు చిన్నారులని గుర్తించి, ప్రభుత్వం అందచేసే న్యూట్రిషన్ ఫుడ్ కు అదనంగా బంగరుకొండ కిట్ అందచేసి 90 శాతం పైగా అనుకూల ఫలితాలు పొందడం జరిగింది. ఇందుకోసం అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజల భాగస్వామ్యం ద్వారా తీసుకున్న చొరవ పట్ల జిల్లాలోని అన్ని వర్గాల నుంచి కలెక్టరు ప్రశంసలు అందుకున్నారు. సార్వత్రిక ఎన్నికలు 2024 ను సమర్ధ నిర్వహణలోనూ మహిళా అధికారిగా ప్రత్యేక గుర్తింపు:. సాధారణ ఎన్నికల నిర్వహణలో జిల్లా ఎన్నికల అధికారిగా అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో వ్యవహరిస్తూ నిరంతరం అన్ని రాజకీయ పార్టీల తో గత ఏడాది గా 2024 ఏప్రియల్ నుంచి ప్రతి బుధవారం సమావేశాలు ఏర్పాటు చేసి సమీక్ష నిర్వహిస్తూ తనదైన ముద్ర వేశారు. ఓటర్ల జాబితా రూపకల్పన దగ్గరి నుంచి ఈవీఎంలను తరలింపు , కౌంటింగ్, ఫలితాలు ప్రకటన, తదుపరి పోలింగ్ సామాగ్రిని సీల్ వేసి భద్రపరచడం వరకు ప్రతి దశలోనూ సమర్ధవంతంగా పనిచేసి ప్రత్యేక గుర్తింపు పొందారు. ఈ ప్రక్రియలో కొత్తగా ఓటరు నమోదుతో పాటు ఓటింగ్ శాతం పెంచేలా ఓటర్లను జాగృతం చేయడంలో వినూత్నంగా వ్యవహరించి కలెక్టర్ మాధవీలత యువ ఓటర్లు పెద్ద ఎత్తున ఓటు హక్కును వినియోగించుకునే చూడడంలో సఫలీకృతులయ్యారు.

# మహిళలు స్వయం శక్తితో ఆర్థికంగా ఎదగాలి

**కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వరరావు (నానాజీ)**



**కాకినాడ రూరల్, విశ్వంవాయిస్ న్యూస్ :** మహిళలు తన కాళ్లమీద తాము నిలబడ స్వయం శక్తితో స్థిరపడి ఆర్థికంగా ఎదగాలని కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వరరావు (నానాజీ) అన్నారు. సోమవారం గుడారిగుంట ఆయన నివాసం వద్ద ఇద్దరి నిరుపేద మహిళలకు పంతం ఫౌండేషన్ ఆధ్వర్యంలో రెండు కుట్టు మిషన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేపూరు గ్రామానికి చెందిన విజయలక్ష్మి, నాగ వీరలక్ష్మి అనే ఇద్దరు మహిళలకు కుటుంబ పోషణ నిమిత్తం కుట్టుమిషన్లు అందించడం జరిగిందన్నారు. ప్రస్తుత సమాజంలో మగవాడి సంపాదనతో పాటు ఆడవారు కూడా ఎంతో కొంత సంపాదిస్తే కుటుంబంలో ఏ లోటు లేకుండా ముందుకు సాగుతుందని, రాబోయే రోజుల్లో ఈ కుటుంబాలకు ఏ కష్టం వచ్చినా జనసేన పార్టీ నుండి సహాయం అందిస్తామని ఆయన భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కాకినాడ రూరల్ జనసేన పార్టీ మండల కార్యదర్శి వేణు, జనసేన నాయకులు సలాది శ్రీనివాస్ బాబు, గరగా చినబాబు, బత్తుల దొరబాబు, శాండీ, సలాది నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి

**గంజాయి అలవాటు పడిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటా ఎస్సై శ్రీను నాయక్**




**కొత్తపేట, ఆలమూరు విశ్వం వాయిస్ న్యూస్** జీవితాలను నాశనం చేసే మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని ఆలమూరు ఎస్సై ఎల్ శ్రీను నాయక్ కోరారు. ఆలమూరు మండలం కొత్తూరు సెంటర్ వద్ద యువతితో ర్యాలీ నిర్వహించారు. లంక గ్రామాల ముఖ్య కూడలైన చెముడులంక శ్రీ శిరిడి సాయి గ్రూప్స్ ఇన్స్టిట్యూషన్ వద్ద యువతకు డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలను వివరించారు. డ్రగ్స్,గంజాయి లాంటి మత్తు పదార్థాలను తీసుకోవడం వలన బంగారు భవిష్యత్తు పాడైపోతుందని తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు మానసిక క్షోభకు గురవుతారని యువకులకు హితవు పలికారు. గంజాయి క్రయ, విక్రయాలు, రవాణా, వినియోగించే వారిపై పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామన్నారు. గంజాయి అలవాటు పడిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై శ్రీను నాయక్ హెచ్చరించారు.

### కొత్తపేట గ్రామంలో పలు చోట్ల డ్రైనేజి సమస్యలు

# పరిష్కారించవలసినదిగా గ్రామస్తులు ఫిర్యాదు



**కొత్తపేట, విశ్వంవాయిస్ న్యూస్** కొత్తపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయములో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమం జరిగినది. గత ఏప్రియల్ నెలలో ప్రభుత్వం కనుగోలు చేసిన ధాన్యంనకు సంబందిత రైతులకు అక్కౌంట్లలో ఇంకనూ డబ్బులు జమ కాలేదని, వెంటనే జమ చేయుటకు చర్యలు తీసుకోవాలసినదిగా కొత్తపేట మండలం ఖండ్రిగ గ్రామ రైతులు కొత్తపేట రెవిన్యూ డివిజనల్ అధికారి జి.వి.వి.సత్యనారాయణ వారికి ఫిర్యాదు చేయగా సదరు సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని తెలియజేసియున్నారు. కొత్తపేట గ్రామంలో పలు చోట్ల డ్రైనేజి సమస్యలు పరిష్కారించవలసినదిగా గ్రామస్తులు ఫిర్యాదు చేసియున్నారు. సదరు కార్యక్రమంలో కొత్తపేట రెవిన్యూ డివిజనల్ అధికారి జి.వి.వి.సత్యనారాయణ, డి.యల్.డి.ఓ యస్.టి.వి. రాజేశ్వరరావు,తహశీల్దార్ జి ఏలీషా,యం.పి.డి.ఓ కె.వాణి తదితర మండల అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

బడి ఈడు పిల్లలందరూ

# బడిలోనే ఉండాలి

**మండల అభివృద్ధి అధికారి ఎస్.వెంకటేశ్వరరావు**



**కొత్తపేట ఆత్రేయపురం, విశ్వంవాయిస్ న్యూస్ :** బడి ఈడు పిల్లలందరూ బడిలోనే ఉండాలని మండల అభివృద్ధి అధికారి ఎస్.వెంకటేశ్వరరావు అన్నారు.మండల విద్యాశాఖాధికారులు వర ప్రసాదరావు,పాచ్చా సాహెబ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ విద్యాభివృద్ధికి ప్రభుత్వం అనేక పథకాలు, ప్రోత్సాహకాలు అందిస్తుందని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు.ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ఎ.ఎల్.ఎస్.కో ఆర్డినేటర్ డి.రమేష్ మాట్లాడుతూ బడి బయట పిల్లలను గుర్తించి,సర్వే నిర్వహించి నిర్దేశించిన తేదీలోగా వారిని బడిలో చేర్పించాలని ఆయన కోరారు.తదనంతరం 'నేను బడికి పోతా' కార్యక్రమంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మురళీకృష్ణ, పి.వెంకటరాజు, వై.వెంకటరాజు, ఉషారాణి,ఎస్.వి.వి. ఎస్.ఎస్. ప్రసాద్, తదితర ఉపాధ్యాయులు, ఎం.ఐ.ఎస్ రాంబాబు, సి.ఆర్.ఎం.టీ లు (సి.ఆర్.పి.లు) రాజేంద్ర ప్రసాద్, ఆత్మారావు,జాన్, సుధాకర్, పార్ట్ టైం ఇన్ స్ట్రక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మిద్దాం



**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :**

కాకినాడ జిల్లా, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు కె సతీష్ కుమార్ వారి మరియు కాకినాడ జిల్లా స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో, జిల్లా అధికారి కె శ్రీలక్ష్మి ఆదేశముల మేరకు ఈ రోజు కాకినాడ సౌత్ స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో స్టేషన్ స్టేషన్ హౌజ్ ఆఫీసర్ అధ్వర్యంలో కాకినాడ అర్బన్ మండలం గాంధీనగర్ లోగల మహాత్మాగాంధీ నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాల గల విద్యార్థిని విద్యార్థులకు ముఖ్యంగా 9వ, 10వ విద్యార్థిని విద్యార్థులకు మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్ధాలు గురించి, మాదకద్రవ్యాలతో పట్టుబడితే చట్టరీత్యా తీసుకొనే కఠిన చర్యలు గురించి అవగాహన కార్యక్రమంను ఏర్పాటు చేసి వారికి సిఐ ఆర్.జె.సతీష్ బాబు , ఉపాధ్యాయుల ఉపన్యాసల ద్వారా అవగాహన కల్పించారు. మాదకద్రవ్యాల గురించి ఎటువంటి సమాచారం తెలిసిన సదరు విషయాన్ని స్థానిక పోలీసులకు గానీ సెబ్ అధికారులకు గానీ తెలియచేయవళసినదిగా వారి యొక్క వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుంది అని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమములో మహాత్మాగాంధీ నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాల హెడ్ మాస్టర్ వెంకటేశ్వరరావు ఇతర ఉపాధ్యాయులు, సౌత్ సిబ్ సిఐ ఆర్.జె. సతీష్ బాబు , సెబ్ ఎస్సై ఐ.ఎన్.ఎస్. బాలాజీ వారి సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**కాకినాడ జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్, ఐపీఎస్**



**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమమునకు 49 మంది ఫిర్యాదుదారులు హాజరై తమ సమస్యలను జిల్లా ఎస్పీ కి స్వయంగా తెలియచేసుకున్నారు. ప్రజల నుండి జిల్లా ఎస్పీ నేరుగా ఫిర్యాదులను స్వీకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకుని, సంబంధిత పోలీస్ అధికారులతో నేరుగా మాట్లాడి, సకాలంలో సమస్యలు పరిష్కరించవలసిందిగా ఆదేశాలు, సూచనలు ఇచ్చారు. జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేనటువంటి ప్రజలు జిల్లాలోని పోలీస్ స్టేషన్లలోను, సర్కిల్ కార్యాలయాలలోను, సబ్ డివిజన్ కార్యాలయాలలో ఫిర్యాదు చేయవచ్చునని, ఆ ఫిర్యాదులను ప్రజా సమస్య పరిష్కార వేదిక ఫిర్యాదులుగానే పరిగణించి సకాలంలో సత్వర న్యాయం చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీసతీష్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (పరిపాలన) ఎం .జే .వి భాస్కరరావు ఇతర అధికారులు పాల్గొన్నారు.



## తిరుమల వెంకటేశ్వరస్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే బండారు సత్యానందరావు,శ్రీనివాస్ కుటుంబ సభ్యులు



**కొత్తపేట విశ్వం వాయిస్ న్యూస్ .** కొత్తపేట ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో విజయం సాధించిన బండారు సత్యానందరావు ప్రమాణస్వీకారం అనంతరం వారి కుటుంబ సభ్యులతో పాటు సోదరుడు శ్రీనివాస్ మరియు వారి కుటుంబ సభ్యులతో కలసి కలియుగ దైవం తిరుమల,తిరుపతి శ్రీ వేంకటేశ్వరస్వామి వారిని దర్శించుకున్నారు.

పనుల్లో దిగాం...

# కూటమిగానే పనిచేస్తాం

**వత్తిడిలు, ఆంక్షలు, వేధింపులు ఉండవు.. గత ప్రభుత్వ తప్పులను మాత్రం చూపించి తీరతాం**
**మహిళా సంఘాల ప్రతినిధుల సమావేశంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**





**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** రాష్ట్రంలో తెలుగుదేశం, జనసేన, బీజేపీలతో కూడిన ఎన్డీయే కూటమికి ఎన్నికల్లో అఖండ విజయం అందుకున్న వెంటనే కూటమిగా అభివృద్ధి పనుల్లో దిగామని, కలిసికట్టుగానే పనిచేస్తామని సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ప్రకటించారు. మహిళా సంఘాల కమ్యూనిటీ ఆర్గనైజర్లు, ప్రతినిధులతో కల్సి సోమవారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మీ ద్వారా ప్రభావితమైన డ్వాక్రా గ్రూపు మహిళలలో అత్యధిక శాతం ఎన్డీయే కూటమిని విశ్వసించి ఆదరించి ఓట్లు వేసి గెలిపించారని పేర్కొన్నారు. డ్వాక్రా గ్రూపులను చూసే మీ అందరినీ ఒక పార్టీకి ఆపాదించారని ఆయన పేర్కొంటూ నిజానికి రాజమండ్రి డ్వాక్రా గ్రూపులు తెలుగుదేశానికి కంచుకోట అనే విషయం వేరే చెప్పనవసరం లేదన్నారు. సంక్షేమ కార్యక్రమాలు వస్తాయని, ఇచ్చిన ప్రతిహామీ నెరవేర్చే ప్రయత్నం జరుగుతోందని ఆయన అన్నారు. ఎన్డీయే కూటమిగా రాజమండ్రిలో ఇచ్చిన హామీలు కూడా నెరవేరుస్తామని ఆయన స్పష్టంచేశారు. ఆరోగ్యకర రాజమండ్రి కార్యక్రమంలో భాగంగా అధ్వాన్నంగా ఉన్న పారిశుధ్యాన్ని ప్రక్షణాల చేశామన్నారు. గత మూడు కౌన్సిల్స్ లో సభ్యులుగా ఉన్న మాజీ కార్పొరేటర్లకు ఎంతో అవగాహన ఉందని, వారంతా బాధ్యతగా వ్యవహరించారని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ చెప్పారు. గత పాలకులు ఎంత దారుణంగా వ్యవహరించారో ఆయన ప్రస్తావిస్తూ, గోదావరి గట్టుమీద వర్షం నీరు ఒక లెవెల్ దాటాక గోదావరిలోకి మళ్లించేలా వాల్వ్ తిప్పాల్సి ఉన్నప్పటికీ గత ఐదేళ్లుగా అసలు ఆ వాల్వ్ తిప్పిన దాఖలాలు లేవని వాపోయారు. నెగ్గిన వెంటనే ఏమిటి ఇదంతా అని చూస్తే, అక్కడ వాల్వ్ దగ్గర నుంచి గోదావరికి వెళ్లే ఛానల్ అంతా చెత్తతో నిండిపోయిందని, అదంతా తీయడానికి ఐదు రోజులు పట్టిందని అన్నారు. వాల్వ్ కూడా తిరగకపోతే కొత్త గా వేశామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ వివరించారు. ఐదేళ్లుగా ఏమి జరిగిందో వెనక్కి తవ్వే ఆలోచన తమకు లేదని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ స్పష్టం చేస్తూ, అసెంబ్లీలో ప్రతిపక్ష హోదా లేకున్నా సరే, జగన్మోహన్ రెడ్డి నిగౌరవించి లోపలకు పంపించామని గుర్తుచేసారు. ఇంతటి భారీ మెజార్టీలు ఇచ్చిన ప్రజల శ్రేయస్సుని దృష్టిలో పెట్టుకుని అభివృద్ధివైపు దృష్టి పెట్టాలని, ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్న ఆలోచనతో ఉన్నామని ఆయన స్పష్టంచేసారు. వేఅయితే గతంలో జరిగిన తప్పులను మాత్రం తప్పులుగా చూపించాల్సిన అవసరం కూడా ఉందని ఆయన స్పష్టంచేశారు. తెల్సి తెల్సి కూడా తప్పులు చేసినపుడు ఎన్డీయే కూటమి సూచన మేరకు చర్యలు ఉంటాయని ఆయన అన్నారు. ఇందులో మొహమాటం లేదన్నారు. అడ్డగోలుగా తప్పులు చేయబోమని, అదే సమయంలో జరిగిన తప్పులను ఎత్తిచూపకపోతే అందులో భాగస్వామ్యం అయినట్లుగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఎంతో నమ్మకంతో నరేంద్ర మోడీ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లను ఆశీర్వదించి తమపై బాధ్యత పెట్టారని ఈ బాధ్యత నిర్వహించడానికి మీ అందరి సహకారం కావాలని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ కోరారు. నగరాన్ని కలసికట్టుగా అభివృద్ధి చేద్దామన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, గతంలో మాదిరిగా నలుపు దుస్తులు, నలుపు మాస్క్ లు పెట్టుకున్నా కార్యక్రమానికి రానివ్వని పరిస్థితులు ఉండబోవని, అలాగే పరదాలు కట్టుకుని తిరిగే విధానం చంద్రబాబు నాయుడికి ఉండదని ఆయన వ్యాఖ్యానించారు. మీ దగ్గరమే వచ్చి మీ సమస్యలు వింటారని, మీతో మమేకమవుతారని అన్నారు. వేధింపులు ఉండవని, మినహాయింపులు ఉండవని అన్నారు. శుభపరిణామంగా మంచి రోజులు వస్తున్నాయని అందరూ కలసికట్టుగా పనిచేయడం ప్రారంభించామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ చెప్పారు. హేవలాక్ బ్రిడ్జి గురించి, మల్టీపర్పస్ స్టేడియం మేచింగ్ గ్రాంట్ సంబంధించిన ఫైళ్లు పట్టుకుని ఎంపీ పురందేశ్వరి ఢిల్లీ వెళ్లారని ఆయన అన్నారు. రాబోయే పుష్కరాలు బాగా చేయాలని, మొన్ననే చంద్రబాబు నాయుడి దగ్గర ప్రస్తావిస్తే, బాగా చేద్దామని అన్నారని ఆయన తెలిపారు. కాగా రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యేగా అధిక మెజార్టీతో విజయం సాధించిన ఆదిరెడ్డి శ్రీనివాస్ను టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి యర్రా వేణు గోపాల రాయుడు శాలువాతో సత్కరించి పుష్ప గుచ్ఛం అందచేసి అభినందించారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, బీజేపీ నాయకులు, జనసేన పార్టీ నాయకులు, అధిక సంఖ్యలో కార్యకర్తలు, ఆర్పీలు, సీఓలు, మహిళ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# మేకల కబేళాలో ఎక్కడ వేసిన వ్యర్థాలు అక్కడే

**చోద్యం చూస్తున్న సంబంధిత అధికారులు**





**ఏలేశ్వరం, విశ్వంవాయిస్ :** ఏలేశ్వరం:పట్టణ పరిధిలో గల మేకల కబేళా రోగాలకు నిలయంగా మారుతుందా అంటే మారుతుందని చెప్పాలి. ప్రతిరోజు ముఖ్యంగా ఆదివారం, మంగళవారం రోజుల్లో ఈ కబేళాలో వందల సంఖ్యలో మేకలను వధించి అక్కడే తయారుచేసి మార్కెట్ కు విక్రయానికి తరలిస్తారును ఇక్కడ ఆరోగ్యకరమైన వాతావరణం ఏమి కనిపించదు.వ్యర్థ పదార్థాలు ఎక్కడ వేసిన పదార్థాలు అక్కడే ఉంటాయి. వాటిని శుభ్రం చేసేందుకు నీటి సౌకర్యం కూడా ఉండదు. ఇదే ప్రదేశంలో తయారు చేసిన మేక మాంసాన్ని విక్రయానికి మార్కెట్లో తెచ్చి కేజీ రూ 800 పైనే విక్రయాలు కొనసాగిస్తున్నారు.దీనిపై పూర్తి నియంత్రణ మున్సిపల్ అధికారులపై ఉంది.కానీ ఆ దిశగా అధికారులు ఎప్పుడూ అడుగులు వేసిన పాపన లేదు. మేకను కబేళాకు తరలించే ముందు పశు వైద్యులు దానికి అనుమతి పత్రం జారీ చేయవలసి ఉంది.కానీ ఆ ప్రక్రియ ఏలేశ్వరం నగర పంచాయతీలో మచ్చుకైనా కనిపించదు.మేక మాంసం తయారై మార్కెట్ కు వచ్చిన తరువాత సానిటరీ గుమస్తా వచ్చి సీల్ వేస్తారు.అయితే ఆ మాంసం చనిపోయిన మేదా, లేకపోతే బ్రతికున్న దాని వధించి తీసుకొచ్చిందనేది 1000 డాలర్ల ప్రశ్నగానే మిగిలిపోతుంది. ప్రతి ఆదివారం తెల్లవారుజామున విక్రయదారులు మున్సిపల్ కార్యాలయానికి వెళ్లి సీలు కు సంబంధించిన మామూలు సమర్పించుకుని మేకలను కబేళాకు తరలిస్తారు.అవి ఆరోగ్యవంతమైన మేకల లేక జబ్బు పడిన మేకల అనేది పైనున్న ఆ భగవంతుడికి తెలియాలని పలువురు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఏలేశ్వరం పంచాయతీ నుండి నగర పంచాయతీగా రూపాంతరం చెంది సంవత్సరాలు గడుస్తున్నా పన్నుల రూపంలో ప్రజల వద్ద నుండి కాసులు ను వసూలు చేస్తున్న అభివృద్ధి మాత్రం ఆమడ దూరంలోనే ఉంది.ఇంకా అదే కబేళా నిర్వహించడంపై పలు అనుమానాలు స్థానికులు వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా నాయకులు అధికారులు మేక మాంసం విగ్రహాలపై,కబేళాపై ప్రత్యేక దృష్టి సాధించాలని స్థానికులు కోరుకుంటున్నారు.

# శ్యామ్ ప్రసాద్ ముఖర్జీకి బిజెపి నాయకులు ఘన నివాళులు



**ఏలేశ్వరం, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏలేశ్వరం మండలం సిరిపురం గ్రామంలోజన సంఘ్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా బీజేపీ కేంద్ర,రాష్ట్ర అధ్యక్షులు శ్రీ జేపీ నడ్డా,శ్రీమతి దగ్గుబాటి పురంధేశ్వరి పిలుపు మేరకు ఈరోజు బలిదాన్ దివస్ కార్యక్రమం సిరిపురం శివాలయం ఆవరణలో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి, మొక్కలు నాటడం జరిగింది.అనంతరం గ్రామం లో ఇంటింటికీ మొక్కలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ కాకినాడ జిల్లా కార్యదర్శి కొల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ దేశంలో ఇద్దరు ప్రధానులు,రెండు జెండాలు ,వేరు వేరు చట్టాలు ఉండకూడదని , కాశ్మీర్ లో 370 ఆర్టికల్ ను రద్దు చేయాలని పోరాటం చేసిన మహనీయుడు ముఖర్జీ అని శ్రీనివాస్ అన్నారు.స్వాతంత్ర్యం అనంతరం ఏర్పడిన నెహ్రూ ప్రభుత్వం లో వాణిజ్యం, పరిశ్రమలు మంత్రిగా పని చేసి, నెహ్రూ వ్యతిరేక విధానాలు నచ్చక పదవికి రాజీనామా చేసి జన సంఘ్ పార్టీ స్థాపించడం జరిగిందని అన్నారు.పోలీసుల నిర్భందంలో దేశం కోసం జూన్ 23 ,1953 లో ప్రాణాలు బలిదానం చేసిన గొప్ప వ్యక్తి ముఖర్జీ అని అన్నారు.బీజేపీ శ్రేణులు ఆయన వర్ధంతిని బలిదాన్ దివస్ గా గుర్తిస్తూ మొక్కలు నాటుతున్నట్లు బీజేపీ కాకినాడ జిల్లా కో ఆపరేటివ్ సెల్ కన్వీనర్ వెలుగూరి హరే రామ అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు సాగి బంగార్రాజు,ఎస్సీ మోర్చ మండల అధ్యక్షులు వజ్రంగి సల్మాన్ రాజు,కొల్లా వీరమణికంఠ,మదినే తాతాజీ,జీరి లచ్చబాబు,నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

మండపేటలో


# శిలాఫలకం ధ్వంసం



**మండపేట, విశ్వం వాయిస్ :** కూటమి పార్టీ అధికార పగ్గాలు చేపట్టినప్పటి నుంచి ఆ పార్టీ కార్యకర్తలు పేట్రేగిపోతున్నారని వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కర్రి పాపారాయుడు, ఆ పార్టీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి రెడ్డి రాధాకృష్ణలు మండిపడ్డారు. ఇటీవల పట్టణంలో జరిగిన శిలాఫలకాల ధ్వంసం ఘటనలు మరువక ముందే మండపేటలో మరో శిలాఫలకం ధ్వసమైంది. ఆదివారం రాత్రి తాపేశ్వరం రోడ్డు లాకుల వద్దకు వెళ్లే దారిలో ఏర్పాటు చేసిన ద్వారపూడి మండపేట రోడ్డుకు సంబంధించిన శిలాఫలకంను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వసం చేశారు. రాజబాబు, పాపారాయుడులు ఆ పార్టీ కార్యకర్తలతో కలిసి అక్కడి వెళ్లారు. శిలాఫలకం ధ్వంసం చేసిన తీరును పరిశీలించారు. వారితో పాటు ఎంపీపీ వుండమట్ల శ్రీనివాస్, జడ్పీటీసీ భర్త కుడుపూడి రాంబాబు, వైసీపీ రూరల్, అర్బన్ కన్వీనర్లు పిల్లా వీరబాబు, నాయకులు నాగిరెడ్డి రాంబాబు, గ్రంథి సూరిపండు, మున్సిపల్ కౌన్సిల్విప్ పోతంశెట్టి ప్రసాద్, షేక్ అలీఖాన్బాబా ఇతర నాయకులు కూడా పరిశీలించి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు సాధనాల శివ, తణుకు అశోక్, శాకా సత్యనారాయణ, గనిశెట్టి సత్తిబాబు, సాంబత్తుల జయబాబు తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 30 నుంచి


# మన్ కీ బాత్ పునః ప్రసారం



**మండపేట, విశ్వం వాయిస్ :** పి ఎం మోడీ మానస పుత్రిక మన్కీ బాత్ (రేడియో ప్రసంగం) కార్యక్రమం ఈనెల జూన్ 30న పునః ప్రారంభం కానుందని జిల్లా బీజేపీ ఉపాధ్యక్షుడు కోన సత్యనారాయణ తెలిపారు. దేశ వ్యాప్తంగా జరిగిన ఎన్నికల నేపథ్యంలో ఫిబ్రవరి 25 న చివరిసారిగా మోదీ మాట్లాడారన్నారు. తరువాత ఎన్నికల కోడ్ రావడం గత 3 నెలలుగా నరేంద్ర మోడీ ఎన్నికల ప్రచారంలో పాల్గొనడం కొంతకాలం దూరంగా ఉన్నారనీ పేర్కొన్నారు. 111వ ఎపిసోడ్ తిరిగి ఈనెల 30 పునఃప్రసారం కానుందని చెప్పారు. నరేంద్ర మోడీ స్వయంగా దేశ ప్రజలకు పిలుపు నిచ్చారనీ తెలిపారు. మై గవ్ ఓపెన్ ఫోరమ్ యాప్ ద్వారా అభిప్రాయాలను పంచుకోవాలని ఎక్స్ ట్విట్టర్ ద్వారా ప్రధాని మోదీ కోరారనీ తెలిపారు. ప్రతినెల ఆఖరి ఆదివారం నాడు వచ్చే మన్ కీ బాత్ కార్యక్రమం ఈనెల 30 న ప్రసారం కానుం దనీ పేర్కొన్నారు. ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు మొదటి అరగంట హిందీ తరువాత తెలుగులో ప్రసారాన్ని బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శక్తికేంద్రాలు, బూత్ స్థాయిల్లో డిడి వన్ చానల్లో తిలకించాలని కోన కోరారు.

ఛాంబర్ ఆఫ్ కామర్స్

# అధ్యక్షులుగా గొల్లబాబు



**మండపేట, విశ్వంవాయిస్ :** మండపేట పట్టణం లోని వ్యాపారస్తులకు న్యాయం చేస్తానని మండపేట ఛాంబర్ ఆఫ్ కామర్స్ నూతన అధ్యక్షులు కాళ్ళకూరి గొల్లబాబు పేర్కొన్నారు. టిడిపి కి గొల్ల బాబు ను వ్యాపారులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిని పురపాలక సంఘం మాజీ చైర్మన్ చుండ్రు శ్రీ వర ప్రకాష్ అభినందించారు. మండపేట ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. సభ్యులు ఆయన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఛాంబర్ ఎన్నికల అధికారి కర్రీ నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ ఎన్నికల్లో ఛాంబర్ పరిధిలోని 34 ట్రేడ్ యూనియన్ నాయకులు పాల్గొని నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. తొలుత కాళ్లకూరి నాగబాబు తన అధ్యక్ష పదవికి రాజీనామా చేసినట్లు నారాయణ రెడ్డి ప్రకటించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మున్సిపల్ చైర్మన్ చుండ్రు శ్రీ వర ప్రకాష్ నూతన అధ్యక్షులు గొల్ల బాబు కు అభినందనలు తెలియజేశారు. 2021 ఛాంబర్ ఎన్నికల్లో జరిగిన పొరపాట్లు తనను ఎంతో బాధించాయని, అప్పట్లో తాను తగిన న్యాయం చేయలేకపో యానని నారాయణరెడ్డి ప్రకటించడం సభలో తీవ్ర చర్చనీ యాంశమైంది. కాగా తన ఎంపికకు కృషి చేసిన ఛాంబర్ సభ్యులకు, పెద్దలకు గొల్లబాబు కృతజ్ఞతలు తెలియజేసారు. గతంలో గొల్ల బాబు ఛాంబర్కు చైర్మన్గా వ్యవహరించారు.

యానిమేటరుల్లు డ్వాక్రా మహిళలకు

# అవినీతిరహిత సేవలందించాలి

**కొత్తపేట గ్రామ పంచాయతీ సర్పంచ్ బూసి జయలక్ష్మి**



**కొత్తపేట, విశ్వంవాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం కొత్తపేట గ్రామ పంచాయతీ నందు సర్పంచ్ బూసి జయలక్ష్మి యానిమేటర్లతో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో గతంలో జరిగిన ఆర్థిక లావాదేవీలు పై ఆరా తీశారు. కొంతమంది యానిమేటర్ల పై పిర్యాదులు ఆమె దృష్టికి వచ్చినట్లు తెలియజేసారు.ఎవరు కూడా ఎటువంటి నగదు లావాదేవీల పై మోసాలకు పాల్పడవద్దని ఎవరైనా లావాదేవీల అవకతవలకు పాల్పడినట్టు ఆమె దృష్టికి వచ్చినట్లైతే చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో యానిమేటర్లు, ఏ పి ఎం లు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు శ్రీకారం

## ప్రజలు నుంచి స్వీకరించే అర్జీలను నిర్ణీత కాలవ్యవధిలో పరిష్కరించాలి.. ప్రజల నుంచి 84 అర్జీలను స్వీకరించాం



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా స్వీకరించే అర్జీలకు నిర్ణీత కాలవ్యవదధి లో అర్జీదారులకు నాణ్యమైన పరిష్కారం అందించాలని జిల్లా కలెక్టర్. కె. మాధవీలత అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమాన్ని సోమవారం స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించి ప్రజల నుండి వచ్చిన అర్జీలను కలెక్టర్ మాధవీ లత.. జేసీ తేజ్ భరత్, డి ఆర్ ఓ నరసింహులు తో కలసి స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డా. కె. మాధవీలత మాట్లాడుతూ ఈరోజు ప్రజల నుంచి 84 అర్జీలను స్వీకరించడం జరిగిందని, ఇందులో ఆన్లైన్ 80 ఆఫ్ లైన్ 4 ఉన్నాయన్నారు. ఆయా శాఖల జిల్లాస్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేయాలన్నారు. అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలని సూచించారు. జిల్లాలో ఏ ఒక్క డయేరియా నమోదు కాకుండా అధికారులు సమన్వయంతో కృషి చేయాలన్నారు. ప్రస్తుతం వర్షాకాలం సీజన్ అయినందున తాగునీటి కలుషితం కాకుండా, మురికి నీటి కుంటలు లేకుండా మున్సిపల్, పంచాయతీ అధికారులు దృష్టి సారించలాన్నారు. ప్రజారోగ్య భద్రతకు అత్యంత ప్రధాన్య తనిస్తూ పారిశుద్ధ్య చర్యలను ముమ్మరం చేయాలన్నారు. ఓవర్ హెడ్ ట్యాంకుల్లో క్లోరిన్ టాబ్లెట్స్, పబ్లిక్ కుళాయిల వద్ద బ్లీచింగ్ పౌడర్ వేయాలని, విద్యాసంస్థలు, పబ్లిక్ గ్యాదరింగ్ ప్రదేశాలు, మార్కెట్ లను పారిశుధ్యం లోపించకుండా చూడలన్నారు. నీటి నిల్వలు ఉన్నచోట గంబూజియా చేపలను పెంచాలని సంబంధిత. అధికారులను ఆదేశించారు. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు.

**వచ్చిన అర్జీలలో కొన్ని :** రాజానగరం మండలం వెలుగు బంద గ్రామానికి చెందిన రుద్ర రాజు వెంకట రవికుమార్ నా పొలం డాక్యుమెంట్లు పరిశీలించి సారి హద్దులు సర్వే చేసి ఇప్పించాలని అర్జీలో కోరారు. కొవ్వూరు మండలం పెనకన మెట్ట గ్రామానికి చెందిన నూతంగి చిన్న వెంకాయమ్మ తన కొడుకు లక్ష్మణరావు నతన మూడు సెంట్ల భూమిని ఆక్రమించడాం కాకుండా ఇంట్లోంచి గెంటి వేసారన్నారు. మా అబ్బాయి కోడలు నన్ను కొడుతున్నారని, వృద్ధాప్యంలో ఉన్న నాకు వారినుంచి రక్షణ కల్పించి నాభూమి ని నాకు ఇప్పించి న్యాయం చేయాలని కోరారు. రాజానగరం మండలం వెలుగు బంద గ్రామానికి చెందిన కాళ్ల నాగేశ్వరరావు జగనన్న కాలనీలో నాకు స్థలాన్ని ఇచ్చి సుమారు సంవత్సరం దాటుతోందని, కానీ మాకు ఇప్పటివరకు లోన్ రాలేదని, కావున నా ఒరిజినల్ డాక్యుమెంట్స్ లేదా



లోన్ అయినా మంజూరు చేయాలని వారు ఆ అర్జీలో కోరారు. రాజమండ్రి పట్టణానికి చెందిన గంట సత్యనారాయణ తన అర్జీలో తన భార్య గంటి కనకదుర్గ పేరుమీద గూడ్స్ ఆటో కొన్నాము. కాకినాడ కు చెందిన నాగిరెడ్డి శ్రీనివాస్ అనే వ్యక్తికి ఆటో అమ్మి వేస్తూ వాయిదాలు చెల్లించాలని కాగితాలు వ్రాసుకుని అమ్మి వేయడం జరిగింది.

శ్రీనివాసు మూడు వాయిదాలు కట్టి మిగతా వాయిదాలు కట్టడం లేదు. పోలీస్ కేసు పెట్టిన స్పందించడం లేదు. కావున న్యాయం చేయాలని వారు ఆ ఆర్జీలో కోరారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎన్. తేజభరత్, డిఆర్ఓ జి. నరసింహులు పర్యాటక శాఖ ప్రాంతీయ సంచాలకులు వి.స్వామి నాయుడు, డియంహెచ్ఓ డా.కె.వేంకటేశ్వర రావు, సీపీఓ ఎల్. అప్పల కొండ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎస్. మాధవరావు,స్త్రీ శిశు సంక్షేమ శాఖ కె. విజయ కుమారి, డిఎల్డిఓ పి. వీణాదేవి, సివిల్ సప్లై జిల్లామేనేజరు, ఎస్ఈపిఆర్ ఎబివి ప్రసాద్, ఎస్ ఈ ఆర్ డబ్ల్యు ఎస్ డి. బాల శంకరరావు, డిఎల్డివోవి. శాంతమణి పలువురు జిల్లా శాఖా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు శ్రీకారం

## ఉద్యానశాఖ రాయితీలు సద్వినియోగం చేసుకోండి : హేమ సుందర్ రావు

**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్:** సోమవారం నూతన ప్రభుత్వఆదేశాల మేరకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు ఎంపీడీవో హేమ సుందర్ రావు తెలిపారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా విసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రతి సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో ఉదయం 10 గంటల నుండి ఒంటిగంట వరకు ప్రజా సమస్యల పరిష్కార వేదికలు భాగంగా ప్రజల నుంచి వచ్చిన అర్జీలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సమస్యలపై క్షేత్రస్థాయిలో నిష్పక్షపాతంగా విచారణ జరిపి సకాలంలో తగు న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ప్రతి సోమవారం మండల స్థాయిలో అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా పాల్గొవాల



న్నారు. హాజరుకాని పక్షంలో కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లవలసి వస్తుందన్నారు. మండలంలోని 350 ఎకరాల్లో మామిడి, జీడి మామిడి,సపోటా వంటి తోటల పెంపకం నిమిత్తం మూడు సంవత్సరాల పాటు ప్రభుత్వం రాయితీలు అందిస్తుందని ఉద్యాన వనశాఖ రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. నేటి నుండి వారం రోజులపాటు పారిశుధ్య వారోత్సవాలు జరుగుతాయని డ్రైన్ల పూడికతీతలు, మంచినీటి ట్యాంకులు శుభ్రపరచడం, వర్షాకాలంలో వచ్చే వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సెక్రటరీలు పాల్గొన్నారు.

# నూతన కలెక్టరును కలిసిన మల్లాడి



**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** మల్లాడి రామారావు మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, కాకినాడ పార్లమెంట్ జనసేన ఎలక్షన్ కమిటీ సభ్యులు డాక్టర్ మల్లాడి రాజేంద్రప్రసాద్ కాకినాడ జిల్లా నూతన కలెక్టర్ ఎస్ షన్మోహన్ ని మర్యాద పూర్వకంగా కలిసి అభినందించారు. గడచిన దశాబ్ద కాలంగా కాకినాడ సిటీ, రూరల్ నియోజకవర్గములలో తమ ట్రస్ట్ ద్వారా విద్య వైద్యం అందివ్వడం జరుగుతుందని ఆరోగ్య సేవలు అందించేందుకు ట్రస్ట్ ఖర్చులతో వాలంటీర్ ను నియమించుటకు అనుమతి కోరగా జిల్లా కలెక్టర్ డిఎమ్ హెచ్ఓ, జి జి హెచ్ సూపరింటెండెంట్ కు ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు.

### ప్రతీకారాలు కాదు..

# అభివృద్ధి నా ఎజెండాగా పనిస్తా

**అనపర్తి మండలం రామవరం గ్రామ పంచాయతీలో రామవరం గ్రామస్థులతో సమావేశం**

**శివాలయం పునఃనిర్మాణం గురించి చర్చించిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి**



**అనపర్తి, విశ్వం వాయిస్ న్యూస్ :** అనపర్తి మండలం రామవరం గ్రామ పంచాయతీలో రామవరం గ్రామస్థులతో సమావేశంలో అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో నన్ను ఇబ్బంది పెట్టిన వారిపై ప్రతీకారాలు తీసుకునే విధానం నాది కాదని నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే నా ప్రధానమైన ఎజెండా అని అందుకోసం నేను చేపట్టే అధికార కార్యక్ర మాల కోసం అందరూ కలిసి రావాలని, అందరి సహకారంతోనూ అభివృద్ధికి శ్రీకారం చుడతామన్నారు. రామవరం గ్రామంలోని పురాతన శివాలయాన్ని పునరుద్ధరించేందుకు ఆలోచన వచ్చిందని దానిని ప్రజల సమక్షంలో ఉంచి నిర్ణయాలు తీసుకుని తద్వారా శివాలయ నిర్మాణం చేపడదామని తెలిపారు. ప్రభుత్వం నుంచి వచ్చే నిధులను ఉన్నంతలో రాబడతానని మిగిలిన నిర్మాణం కోసం ప్రజలు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తే శివాలయాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. గ్రామ ప్రముఖులు, పారిశ్రామికవేత్త మేడపాటి రామలింగారెడ్డి సారధ్యంలో ఈ నిర్మాణాన్ని చేపట్టాలని అంతా పారదర్శకంగా సాగాలని ఆలోచనతో ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసామన్నారు. ఆలయ నిర్మాణం పార్టీలకతీతంగా జరపటం కోసం ఈ నిర్ణయం తీసుకున్నామని అందరూ కలిసి వస్తే ఒక బృహత్తరమైన ఆలయాన్ని నిర్మించుకోవచ్చని రామకృష్ణారెడ్డి తెలిపారు. తన పదవీకాలంలో రామదాసు పుంత రోడ్డు కోసం కోటి రూపాయలు నిధులు తేవడం జరిగిందని దాదాపు 70% పనులు పూర్తయ్యాక ప్రభుత్వం మారిపోవడంతో ఆ పనులను అప్పటి వైసిపి మాజీ ఎమ్మెల్యే సూర్యనారాయణ రెడ్డికి కాంట్రాక్టర్ కి మధ్య ఏమి తేడా వచ్చిందో తెలియదు కానీ నిలిపివేయడం జరిగిందన్నారు. ఈ ఐదేళ్లు రోడ్లన్నీ శిధిలమై శిధిలావస్థకు వచ్చాయని వాటిని పునరుద్ధరించడమే లక్ష్యంగా పని చేస్తానన్నారు. అలాగే అనపర్తి నియోజకవర్గంలో ప్రసిద్ధి చెందిన దేవాలయాలు ఉన్నాయని వాటిని కూడా అభివృద్ధి చేసి ఒక ఆధ్యాత్మిక కేంద్రాలుగా విలసిల్లేలా తయారు చేయడానికి తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సిరసపల్లి నాగేశ్వరరావు, పారిశ్రామికవేత్తలు కర్రి వెంకటరెడ్డి, కొవ్వూరు వీర రాఘవరెడ్డి, గొలుగూరి వీర రాఘవరెడ్డి (జీవి), చింత సురేష్ రెడ్డి, కర్రి సత్యనారాయణరెడ్డి, నెంబర్ వన్ శ్రీను, ఎంపీటీసీలు గౌతమి, భాగ్యలక్ష్మి లు పాల్గొన్నారు.

### జూన్ 29న విజయవాడలో పి.డిఎస్.యు

# రాష్ట్ర జనరల్ కౌన్సిల్‌ను జయప్రదం చేయండి

## పి.డి.ఎస్.యు రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఎస్.కిరణ్ కుమార్ పిలుపు



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** శాస్త్రీయ విద్యాసాధన కై, ప్రభుత్వ విద్యా పరిరక్షణకై నిరంతరం ఉద్యమిస్తున్న పిడిఎస్. యు విద్యార్థి సంఘం ఈనెల 29న విజయవాడలో జరుగు పి.డి ఎస్.యు రాష్ట్ర స్థాయి జనరల్ కౌన్సిల్ ను జయప్రదం చేయాలని పి.డి ఎస్.యు రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కిరణ్‌కుమార్ పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా స్థానిక మావోభవన్ కార్యాలయంలో శనివారం నాడు పి.డి ఎస్.యు శ్రేణులు రాష్ట్ర జనరల్ కౌన్సిల్ నిర్వహణ పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా పిడిఎస్.యు రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కిరణ్‌కుమార్ మాట్లాడుతూ 1974లో ఏర్పడిన పిడిఎస్.యు స్వేచ్ఛ, సమానత్వం కోసం, శాస్త్రీయ విద్యాసాధన కొరకు నూతన ప్రజాస్వామిక వ్యవస్థ నిర్మాణం కోసం అవిశ్రాంతంగా కృషి చేస్తుందన్నారు. ఈ క్రమంలోనే జార్జి రెడ్డి ,జెసిఎస్ ప్రసాద్, కోలా శంకర్, శ్రీపాద శ్రీహరి ,చేరాలు తదితరులు ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం నిర్మాణం కోసం రాజ్యంతో పోరాడి తమ ప్రాణాలను అర్పించారని అన్నారు. వారు అందించిన విప్లవస్ఫూర్తితో విద్యార్థుల హక్కులకై రాజీలేని పోరాటాలను నిర్వహిస్తోందని తెలిపారు. ఈ క్రమంలోనే సంస్థ నిర్మాణాన్ని మరింత బలోపేతం చేసుకునేందుకు పిడిఎస్ యు రాష్ట్రస్థాయి జనరల్ కౌన్సిల్ సమావేశాలు జూన్ 29న విజయవాడలో జరుపుకోవాలని పిడిఎస్ యు రాష్ట్ర కార్యవర్గం నిర్ణయించిందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యను హక్కుగా ,బాధ్యతగా ప్రజలకు అందరికీ అందిస్తామని చట్టం చేశారు తప్ప దాన్ని అమలుకు నోచుకోలేక ,ప్రైవేట్ విద్యా సంస్థలు ఆర్థికమే ధ్యేయంగా విద్యను అంగడి సరుకుగా మార్చేశారని అన్నారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం విశ్వ విద్యాలయాలను దేశానికి పట్టుకొమ్మలుగా ఉన్నటువంటి వాటిని నేడు బ్రాహ్మణీయ భావజాలంగా విశ్వవిద్యాలయాలను అగ్ర హారాలుగా మారుస్తున్నారని అన్నారు. నూతన జాతీయ విద్యా విధానం పేరుతో బ్రాహ్మణీయ భావజాలాన్ని విద్యార్థుల మెదడులో చెప్పించేందుకు బిజెపి ప్రభుత్వం చాప కింద నీరులా తమ మనువాద భావజాలాన్ని పాఠ్యాంశాలలో ముద్రిస్తున్నారని అన్నారు. భవిష్యత్ తరాలకు వైద్యం అందించే నీట్ ఎంట్రన్స్ వంటి జాతీయ పరీక్షలకు పేపర్ లీకులు, ఫలితాల్లో గందరగోళం సృష్టిస్తూ విద్యార్థులను భయభ్రాంతులకు గురి చేస్తుందని అన్నారు. రాష్ట్రంలో ప్రత్యేక హోదా, విభజన హామీలు, కేంద్రీయ విద్యాసంస్థల ఏర్పాటు పైన, విశాఖ ఉక్కు పరిశ్రమ పరిరక్షణకై పి డి ఎస్ యు ముందుండి పోరాడిందన్నారు. అలాగే సంక్షేమ హాస్టల్స్ ప్రభుత్వ పాఠశాలలు ఉన్నత సాంకేతిక విద్యాసంస్థల్లో విద్యార్థులు ఎదుర్కొనే సమస్యలపై భవిష్యత్ కార్యక్రమం రూపొందించి, విద్యార్థులను చైతన్యపరిచి ఉద్యమించేందుకు సన్నద్ధం చేస్తోందన్నారు. పిడిఎస్ యు తన సంస్థ నిర్మాణాన్ని మరింత పటిష్టపరుచుకునేందుకు జూన్ 29న విజయవాడలో జరుగు రాష్ట్రస్థాయి జనరల్ కౌన్సిల్ ను విద్యార్థులు, ప్రజలు, ప్రజాస్వామికవాదులు తమ వంతు సహాయ, సహకారాలు అందించి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు జిల్లా ఉపాధ్యక్షులు కె.భాను ప్రసాద్,పీ డి ఎస్ యు నాయకులు దినేష్, మావో రెడ్డి,సాయికుమార్, అహ్మద్, వంశీ మరియు తదితరులు పాల్గొన్నారు.

# నెలరోజుల్లో క్వారీ గోతుల్లో నీరు తోడాలి.. గోతులు పూడ్చాలి

**మనప్రాంత అభివృద్ధి మన బాధ్యత.. లేదంటే మళ్ళీ ఉద్యమం.. స్టాండింగ్ కమిటీ మాజీ చైర్మన్ బర్రే కొండబాబు అల్టిమేటం**

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ప్రమాదకరంగా మారిన క్వారీ గోతులను క్వారీ యజమానులు వెంటనే పూడ్చే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని నగరపాలక సంస్థ స్టాండింగ్ కమిటీ మాజీ చైర్మన్ బర్రే కొండబాబు డిమాండ్ చేశారు. కొత్తగా ఎన్నికైన రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్,రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి,మంత్రి కందుల దుర్గేష్ కు,అన్ని పార్టీల నాయకులకు వినతి పత్రాలు అందచేస్తామని ఆయన తెలిపారు. ఈ సమస్య పరిష్కారించాలని కోరుతూ సోమవారం నగరపాలక సంస్థ లో నిర్వహించిన ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో అధికారులకు బర్రే కొండబాబు వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మనప్రాంత అభివృద్ధి మన బాధ్యత అన్నారు. ప్రమాదకరంగా ఉన్న రాజమండ్రి క్వారీ గోతుల్లో నిలిచిన నీటిని తోడి పూడ్చుతామని,గోతుల వద్ద ప్రమాదాలు నివారించేందుకు ఫెన్సింగ్ ఏర్పాటు చేస్తామని క్వారీ యజమానులు గతంలో అంగీకరించారని,కాని ఇంతవరకు కార్యాచరణ జరగలేదని విమర్శించారు. దీని కోసం నగరపాలక సంస్థ, మైన్స్ విభాగం, రెవెన్యూ, పోలీసు అధికారులతో జాయింట్ యాక్షన్ కమిటీ వేయాలని కోరారు. అలాగే సున్నంబట్టి లేఅవుట్ రోడ్డులో 70 అడుగుల లోతున ఉన్న క్వారీ గోతుల్లో ప్రమాదాలు నివారించేందుకు మాస్టర్ ప్లాన్ ప్రకారం 100 అడుగుల రోడ్డు నిర్మించాలని కోరారు. అలాగే



రాత్రిపూట చీకట్లో ద్విచక్ర వాహనదారులు గోతుల్లో పడిపోకుండా మరికొన్ని స్తంభాలు వేసి వీధిలైట్లు ఏర్పాటు చేయాలని కొండబాబు కోరారు. 2011 నుంచి తాము ఈ సమస్య పరిష్కారానికి పోరాటం చేస్తున్నామని, హైకోర్టులో పిల్ వేశామని లోకాయుక్తను ఆశ్రయించామని గుర్తు చేశారు. హైకోర్టు తీర్పును కూడా క్వారీ యజమానులు బేఖాతరు చేస్తున్నారని,అందువల్లే ప్రమాదాలు,మరణాలు ఆగడంలేదన్నారు. మండిపడ్డారు. నెల రోజుల్లో చర్యలు చేపట్టక పోతే ఇక తాడోపేడో తేల్చుకుంటామని బర్రే కొండబాబు హెచ్చరించారు. గతంలో ఒకసారి క్వారీ గోతుల నీటిలో దిగి నిరసన దీక్ష చేశానని, అవసరమైతే మళ్ళీ దీక్ష చేస్తానని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సున్నంబట్టి లేఅవుట్ కమిటీ అధ్యక్షుడు కె.వి.వి.సత్యనారాయణ, కార్యదర్శి బాబురావు, ఉపాధ్యక్షుడు లక్ష్మీనారాయణ,కె.వెంకటేశ్వర రావు, నాగేంద్ర పాల్గొన్నారు.

### మౌలిక సదుపాయాల

# కల్పనకు ప్రాధాన్యత

## టిడ్కో గృహాల వద్ద చైర్ పర్సన్ దుర్గారాణి పర్యటన



**మండపేట విశ్వం వాయిస్:** పురపాలక సంఘం పరిధిలో నీ టిడ్కో లో మౌలిక సదుపాయాల కల్పన కు ప్రాధాన్యత ఇవ్వాలని మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ దుర్గారాణి పేర్కొన్నారు. పట్టణ పరిధిలోని 20వ వార్డు వల్ల కొంత కాలనీలో నిర్మించిన టిడ్కో గృహ సముదాయాలను మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ దుర్గారాణి సందర్శించారు. మున్సిపల్ కమిషనర్ బి రాము ను వెంటబెట్టుకుని కాలనీలోని పలు వీధుల్లో పర్యటించారు. స్థానికంగా నెలకొన్న పలు సమస్యలను గుర్తించారు. ప్రధానంగా డ్రెయిన్ల మధ్యలో ఉండే మ్యాన్ హోల్స్ పరిశీలించారు. మ్యాన్ హోల్స్ పై సిమెంటు కవర్లను పారిశుధ్య కార్మికులచే ఓపెన్ చేయించి అందులో పేరుకుపోయిన చెత్తను బయటకు తీయించారు. మ్యాన్ హోల్స్ ద్వారా వాటర్ పంపింగ్ చేయించి చెత్తను బయటకు పంపించి వేశారు. పలు సమస్యలు స్థానికులు విన్నవించగా వాటిని వెంటనే పరిష్కరించాలని చైర్ పర్సన్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మందపల్లి రవి కుమార్, గ్రంథి శ్రీనివాస్, డిఈఈ కె శ్రీనివాస్, టిడ్కో సిబ్బంది, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే నానాజీకు అభినందనల వెల్లువ



**కాకినాడ రూరల్, విశ్వంవాయిస్ న్యూస్ :** కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వరరావు (నానాజీ) ప్రమాణ స్వీకారం చేసి, ఇంటికి వచ్చిన తరుణంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, జన సైనికులు, కాకినాడ రూరల్ ప్రజానీకం, జన సైనికులు అధిక సంఖ్యలో పాల్గొని ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.


# వాలంటీర్లకు ఆ బిల్లులు కట్

ANDHRA PRADESH GOVERNMENT

**కాకినాడ సిటీ విశ్వం వాయిస్ న్యూస్ :** ఈ నెల వాలంటీర్లు, గ్రామ వార్డు సచివాలయం సిబ్బంది జీతంతో పాటు సాక్షి పేపర్ బిల్లుగా రూ.200 ప్రభుత్వ నిధుల నుంచి కట్ అయ్యింది. జీతంతో పాటు పేపర్ బిల్లును కూడా సీఎఫ్ఎంఎస్లో అప్లోడ్ చేశారు. దీనిపై కేబినెట్ భేటీలో కొంతమంది మంత్రులు ప్రశ్నించారు. దీంతో తక్షణమే స్పందించిన ఉన్నతాధికారులు. సాక్షి పేపర్ బిల్లులను అప్లోడ్ చేయడం నిలిపేశామని బదులిచ్చారు. ఇక నుంచి పేపర్ బిల్లులు కట్ చేస్తున్నట్లు తెలిపింది.


# ప్రజా ఫిర్యాదులకు సత్వర పరిష్కారం

## ఇన్ ఛార్జ్ కమిషనర్ పి. సత్యకుమారి.. కార్పొరేషన్‌లో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక



**కాకినాడ సిటీ :విశ్వం వాయిస్ న్యూస్**

ప్రజల నుంచి వచ్చిన ప్రతి ఒక్క ఫిర్యాదుకు సత్వర పరిష్కారాన్ని అందిస్తామని కాకినాడ నగరపాలక సంస్థ ఇన్ ఛార్జ్ కమిషనర్, ఎస్ఈ పి.సత్యకుమారి చెప్పారు. స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమాలను నిర్వహించారు. ఉదయం 9:30 నుంచి 10:30 వరకు ఫోన్ ద్వారా వచ్చిన వినతులను ఇన్చార్జి కమిషనర్ సత్యకుమారి స్వీకరించారు. డంపింగ్ యార్డ్, పారిశుధ్యం,వీధి దీపాల సమస్య వంటి దాదాపు 26 సమస్యలను ప్రజలు ఫోన్ ద్వారా వివరించారు. ఆయా సమస్యలను సత్వరమే పరిష్కరించాల్సిందిగా ఇన్చార్జి కమిషనర్ సత్య కుమారి ఆయా విభాగాతిపతులను ఆదేశించారు. అనంతరం పదిన్నర నుంచి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదులను స్వీకరించారు. ఇంజనీరింగ్ విభాగం నుంచి మూడు టౌన్ ప్లానింగ్, రెవిన్యూ సమస్యల పై ఒక్కొక్కరు, యూపీఏ విభాగానికి సంబంధించి ఒకరు... మొత్తం ఆరుగురు వివిధ సమస్యలపై దరఖాస్తులు అందజేశారు. ఈ సందర్భంగా ఇన్చార్జి కమిషనర్ సత్యకుమారి మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన సమస్యలను రెండు మూడు రోజుల వ్యవధిలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఆర్థికపరమైన అంశాలపై అవసరమైన అంచనాలను రూపొందించి తదుపరి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయా విభాగాధిపతులను ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో అదనపు కమిషనర్ సిహెచ్ నాగ నరసింహారావు, డిప్యూటీ కమిషనర్ గుంటూరు శేఖర్, ఎంహెచ్ఓ డాక్టర్ పృథ్వి చరణ్, స్మార్ట్ సిటీ ఎస్ఈ



వెంకటరావు,ఈఈ మాధవి, మేనేజర్ కర్రి సత్యనారాయణ, వివిధ విభాగాల సూపరింటెండెంట్లు,డిఈ లు,ఏఈ లు పాల్గొన్నారు.



# జనసేనతో టాలీవుడ్

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాజకీయాల్లో బిజీబిజీగా గడుపుతున్నారు. బాధ్యతలు స్వీకరించాక తన మార్క్ పాలనను రాష్ట్ర ప్రజలకు చూపిస్తున్నారు. అధికారులతో వరుస మీటింగ్స్, సమీక్షలు నిర్వహిస్తున్నారు. అదే సమయంలో కొన్ని విషయాల్లో అధికారులను నిలదీస్తున్నారు. తన కార్యాలయం బయట ప్రజా దర్బార్ నిర్వహిస్తూ.. అక్కడికక్కడే కొన్ని సమస్యలు క్లియర్ చేస్తూ అందరి చేత ప్రశంసలు అందుకుంటున్నారు. అయితే పవన్ చేతిలో ఉన్న సినిమాలకు సంబంధించిన షూటింగ్స్ ప్రస్తుతం హోల్డ్ లో ఉన్న విషయం తెలిసిందే. ఉస్తాద్ భగత్ సింగ్, ఓజీ, హరిహర వీరమల్లు సెట్స్ లోకి మళ్లీ పవన్ ఎప్పుడు అడుగు పెడతారో కూడా తెలియదు. అదే సమయంలో పవన్ ఫస్ట్ మూవీ హీరోయిన్ గుర్తుందా? అదేనండీ సుప్రియ యార్లగడ్డ. ఆ ఒక్క సినిమా చేసిన సుప్రియ.. ఆ తర్వాత మూవీస్ కు పూర్తిగా దూరమయ్యారు. ఇప్పుడు పలు తెలుగు సినిమాలు నిర్మిస్తున్నారు. ఆమెతో పవన్ అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి (1996) సినిమా చేశారు. ఇప్పుడు పవన్, సుప్రియ దిగిన పిక్ సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. పవన్ ను నేడు పలువురు తెలుగు సినీ నిర్మాతలు కలిసిన విషయం తెలిసిందే. అంతా కలిసి పవన్ ను అభినందించిన తర్వాత ఇండస్ట్రీలో ఉన్న సమస్యలపై చర్చించినట్లు తెలుస్తోంది. అయితే పవన్ ను కలిసిన వారిలో సుప్రియ కూడా ఉన్నారు. భేటీ అయ్యాక పవన్, సుప్రియ కలిసి ఫోటో తీసుకున్నారు. ఆ సమయంలో సుప్రియ.. పవన్ కు స్పెషల్ బుక్ కూడా బహుకరించినట్లు తెలుస్తోంది. ఇక తెలుగు ఫిల్మ్ ఛాంబర్ అధ్యక్షుడు, నిర్మాత దిల్ రాజు కూడా పవన్ తో కలిసి పిక్ తీసుకోగా.. ఆ ఫోటో కూడా ఇప్పుడు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. పిక్ అదిరిందని నెటిజన్లు చెబుతున్నారు. అయితే తెలుగు చిత్ర పరిశ్రమలో ఉన్న సమస్యలపై పవన్ తో పూర్తి స్థాయిలో చర్చించలేదని నిర్మాత అల్లు అరవింద్ మీడియాకు తెలిపారు. త్వరలో మరోసారి కలిసి అన్ని విషయాలపై కూలంకషంగా చర్చిస్తామని ఆయన చెప్పారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రులను సినీ పరిశ్రమ తరఫున అభినందించడానికి అపాయింట్మెంట్ అడిగినట్టు, తమ రిక్వెస్ట్ కు పవన్ కళ్యాణ్ సానుకూలంగా స్పందించినట్టు అల్లు అరవింద్ తెలిపారు. దీని బట్టి చూస్తే.. ప్రత్యేకంగా ఒక వేడుకను ఏర్పాటు చేస్తున్నట్లు తెలుస్తోంది. సోమవారం మధ్యాహ్నం విజయవాడ క్యాంపు కార్యాలయంలో పవన్ తో తెలుగు నిర్మాతల సమావేశం జరిగింది. అందులో రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్ కూడా పాల్గొన్నారు. అయితే పవన్ ను కలిసిన వారిలో నిర్మాతలు సి.అశ్వనీదత్, ఎ.ఎం.రత్నం, డి. సురేష్ బాబు, ఎస్.రాధాకృష్ణ (చినబాబు), దిల్ రాజు, భోగవల్లి ప్రసాద్, డి.వి.వి.దానయ్య, సుప్రియ యార్లగడ్డ, ఎన్.వి.ప్రసాద్, బన్నీ వాసు, నవీన్ ఎర్నేని, నాగవంశీ, టి.జి.విశ్వప్రసాద్, వంశీ కృష్ణ, వై.రవిశంకర్ తదితరులు ఉన్నారు. వీరందరూ కలిసి తీసుకున్న గ్రూప్ ఫోటో కూడా ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

సినీ వాయిస్ CINEMA

# కల్కి ఊపిరిపోస్తాడా?

ఎవరు ఒప్పుకున్నా ఒప్పుకోకపోయినా, టాలీవుడ్ సినీ ఇండస్ట్రీ గత కొన్ని నెలలుగా చాలా వరస్ట్ ఫేజ్ ను చూస్తోంది. కరోనా పాండమిక్ టైంలో సినీ ఇండస్ట్రీ ఎలాంటి ఇబ్బందులు పడిందో, అంతకంటే దారుణమైన స్థితిలో ఇప్పుడు తెలుగు చిత్ర పరిశ్రమ ఉంది. సంక్రాంతి సినిమాలు బాక్సాఫీస్ కు కళ తీసుకొచ్చాయి కానీ, ఆ తర్వాత అదే రేంజ్ లో బ్లాక్ బస్టర్స్ గా నిలిచిన చిత్రాలు రాలేదు. గడిచిన ఐదు నెలల్లో సరైన సినిమా లేక థియేటర్లు బోసిపోయాయి. ఓవైపు మలయాళం నుంచి బ్యాక్ టూ బ్యాక్ బ్లాక్ బస్టర్లు వస్తుంటే, తెలుగులో మాత్రం పెద్ద సినిమాలు రిలీజ్ చేసుకోడానికే వెనకడుగు వెయ్యాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఐపీఎల్ క్రికెట్, ఎలక్షన్స్, ఎండల తీవ్రతతో జనాలు సినీ వినోదం కోసం థియేటర్లకు రాలేదనేది వాస్తవం. ఈ కారణం చేతనే పెద్ద హీరోలంతా ఈసారి సమ్మర్ సీజన్ లో సినిమాలు రిలీజ్ చెయ్యలేదు. అయితే ధైర్యం చేసి మార్చి నెలాఖరున వచ్చిన 'టిల్లు స్క్వేర్' మూవీ మాత్రం బాక్సాఫీసు వద్ద బ్లాక్ బస్టర్ హిట్ గా నిలిచింది. అన్ని అనుమానా లను పటాపంచలు చేస్తూ, కంటెంట్ నచ్చితే ప్రేక్షకులు దేన్నీ లెక్క చేయరని నిరూపించింది. కానీ టిల్లుగాడి సినిమా తర్వాత జనాలను రప్పించి, థియేటర్లకు కళ తీసుకొచ్చే ఒక్కటంటే ఒక్క మూవీ కూడా రాలేదు. ఎన్నో ఆశలు పెట్టుకున్న 'ఫ్యామిలీ స్టార్' లాంటి సినిమాలు డిజాస్టర్లుగా మారాయి. మధ్యలో కొన్ని మీడియం రేంజ్ మూవీస్ పాజిటివ్ టాక్ తెచ్చు కున్నప్పటికీ, జనాలు థియేటర్ల వైపు చూడకపోవడంతో కమర్షియల్ ఫెయిల్యూర్స్ గా మిగిలిపోయాయి. ఇక చిన్నా చితకా చిత్రాలైతే, ఎప్పుడొచ్చాయో తెలియ కుండానే అలా వచ్చి ఇలా వెళ్లిపోయాయి. దీంతో టాలీవుడ్ బాక్సాఫీస్ కొన్ని నెలలుగా బోసిపోయింది. ఇలాంటి పరిస్థితుల్లో ఇప్పుడు ప్రేక్షకుల ముందుకు వస్తోన్న 'కల్కి 2898 %ూాణ%' చిత్రంపైనే అందరూ హోప్స్ పెట్టుకున్నారు. ఇది కనుక హిట్టయితే మళ్ళీ ఎప్పటిలాగే బాక్సాఫీసు గాడిలో పడుతుందని భావిస్తున్నాయి.



ఈ బ్యూటీ మోడలింగ్ కెరీర్‌తో అంతర్జాతీయ వినోద పరిశ్రమలోకి ప్రవేశించింది. ఈ రంగంలో వేగంగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రసిద్ధ ఫ్యాషన్ డిజైనర్లు, ఫోటోగ్రాఫర్‌ల దృష్టిని ఆకర్షించింది. అద్భుతమైన అందం, ప్రశాంతత, తేజస్సుతో పాటు, ప్రతిష్టాత్మక వీకెండ్ క్యాట్‌వాక్‌లతో.. హై-ఫ్యాషన్ మ్యాగజైన్‌ల ఫోటోషూట్లలో అనేక అవకాశాలను అందుకుంది. నటిగా బాలీవుడ్ లో తన ప్రయాణాన్ని కొనసాగిస్తోంది.. ఇంతకీ ఎవరా నటి? అంటే...! అందాల రాణి రూహీ సింగ్ గురించే ఇదంతా. ఈ టాప్ మోడల్ మధుర్ భండార్కర్ 'క్యాలెండర్ గర్ల్స్'తో తన నటనా ప్రయాణాన్ని ప్రారంభించింది. తొలి ప్రయత్నమే విమర్శకుల ప్రశంసలు పొందింది. నటిగా మోడల్ గా అందరి దృష్టిని ఆకర్షించింది. ఫ్యాషన్ పరిశ్రమ సంక్లిష్టతలను అర్థం చేసుకుని యువ మోడల్‌గా బలవంతపు ఫోటోషూట్లు ఎలా చేయాల్సి వస్తుందో తొలి సినిమాలో నటించి చూపించింది. ఈ పాత్ర మంచి గుర్తింపును సంపాదించింది.

## పాలకోవా అందంతో ఊరిస్తున్నా ఛాన్సులేవీ?

అప్పటి నుండి రూహీ తన పరిధిని విస్తరిస్తూనే ఉంది. పలు అంతర్జాతీయ ప్రాజెక్టులలో సవాల్ అనిపించే పాత్రలను పోషిస్తోంది. ఎమ్మీకి నామినేట్ అయిన డాక్యుమెంటరీ 'ది వరల్డ్ బిఫోర్ హర్'లో కనిపించింది. నెట్‌ఫ్లిక్స్ రియాలిటీ సిరీస్- సోషల్ కరెన్సీలో కూడా నటించింది. ఇండీ చిత్రాల నుండి ప్రధాన స్రవంతి హాలీవుడ్ షోల వరకూ...నటిగా తన బహుముఖ ప్రజ్ఞ తో పరిధిని విస్తరించుకుంది. తాను నటించే పాత్రలకు డెప్త్ తో పాటు ప్రామాణికతను తీసుకురాగల సామర్థ్యం ఉన్న నటి అని ప్రశంసలు అందుకుంది. అలాగే రూహీకి ప్రపంచవ్యాప్తంగా ప్రయాణించే హ్యాబిట్ ఉంది. దాంతో పాటు కింగ్ ఫిషర్ గాళ్ గా విదేశాలలో గౌరవం ఉంది. అంతర్జాతీయ మోడలింగ్ ఏజెన్సీలు, సంస్థలతో కలిసి పనిచేయడానికి ఇది దారులు తెరిచింది. రూహీ సింగ్ ఇంతకుముందు మంచు కాంపౌండ్ లోను ఓ చిత్రంలో నటించింది. మోసగాళ్లు అనేది టైటిల్. ఈ మూవీ తో అంతగా గుర్తింపు రాకపోయినా కానీ తెలుగు చిత్రసీమలో తనకు ఇది ఆరంగేట్రం. రూహీ నిరంతర ఫోటోషూట్ల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఈ బ్యూటీ బోల్డ్ ఫోటోషూట్లతో చెలరేగుతోంది.



క్రీడా వాయిస్

# ర్యాంకింగ్స్‌లో భారత ఆర్చర్ల హవా

## పురుషుల, మహిళల కేటగిరీల్లో పారిస్ బెర్తులు



భారత ఆర్చర్లు ఒలింపిక్స్ బెర్తు ఖరారు చేసుకున్నారు. పురుషుల, మహిళల కేటగిరీలో విశ్వ క్రీడల బెర్తు సాధించి డబుల్ ధమాకా మోగించారు. సోమవారం వరల్డ్ ఆర్చరీ రాంకింగ్స్ విడుదల చేసింది. ఐదు పోటీల్లో భారత ఆర్చర్లు అర్హత సాధించారు. మహిళా, పురుష ఆర్చర్లు వ్యక్తిగత విభాగంలో.. మిక్స్‌డ్ కేటగిరీలో క్వాలిఫై అయ్యారు. ఇక స్క్వాడ్ విషయానికొస్తే.. తరుందీప్ రారు, ధీరజ్ బొమ్మదేవర, ప్రవీణ్ జాదవ్‌లు పురుషుల విభాగంలో పోటీ పడనున్నారు. మహిళల స్క్వాడ్‌లో సీనియర్ దీపికా కుమారి, యువకెరటాలు భజన్ కౌర్, అకింత భకత్‌లు విశ్వ క్రీడల బెర్తు దక్కించుకున్నారు.

**మిక్స్‌డ్ ఈవెంట్‌లో :** భారత పురుష, మహిళా ఆర్చర్లు మూడంచెల ఎంపిక దశను దాటి మరీ ఒలింపిక్స్ రేసులో నిలిచారు. తాజాగా ప్రకటించిన ర్యాంకింగ్స్‌లో టాప్‌లో నిలిచి విశ్వ క్రీడలకు అర్హత సాధించారు. చైనా ఆర్చర్లు కూడా పురుషుల కేటగిరీలో ఒలింపిక్స్‌కు క్వాలిఫై అయ్యారు. మహిళల విభాగంలో ఇండోనేషియా ఆర్చర్లకు టీమ్ కోటా లభించింది. ప్రతి సెక్షన్‌లో 12 జట్లు పోటీ పడుతాయి. మిక్స్‌డ్ ఈవెంట్‌లో ఐదు జట్లు టైటిల్ వేటలో తలపడతాయి.

# సెమీస్‌కు దక్షిణాఫ్రికా



ఐసిసి టి20 ప్రపంచకప్ సెమీఫైనల్లోకి దక్షిణాఫ్రికా ప్రవేశించింది. వెస్టిండీస్‌తో సోమవారం జరిగిన నిర్ణయాత్మక మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా జట్టు మూడు వికెట్ల తేడాతో విజయం సాధించి సెమీస్ బెర్త్ సాధించింది. చివరి ఓవర్ వరకు ఉత్కంఠభరితంగా సాగిన ఈ మ్యాచ్‌లో నెగ్గిన దక్షిణాఫ్రికా గ్రూప్-2లో ఆరు పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచింది. వర్షం వల్ల కుదించిన మ్యాచ్‌లో.. డక్‌వర్త్ లూయిస్ పద్ధతిలో ఏడు వికెట్ల నష్టానికి 124పరుగులు చేసి విజయాన్ని అందుకుంది. తొలిగా బ్యాటింగ్‌కు దిగిన వెస్టిండీస్ 20ఓవర్లలో 8వికెట్ల నష్టానికి కేవలం 135 పరుగులు మాత్రమే చేసింది. దక్షిణాఫ్రికా బౌలర్లలో షాంసీకి మూడు వికెట్లు తీసుకున్నాడు. అయితే చేజింగ్ సమయంలో వర్షం రావడంతో సౌతాఫ్రికా టార్గెట్‌ను 17 ఓవర్లలో 123 రన్స్‌కు కుదించారు. ఇంకా అయిదు బంతులు మిగిలి ఉండగానే ఆ టార్గెట్‌ను దక్షిణాఫ్రికా అందుకుంది. చివరలో జేన్‌సన్ ఓ సిక్సర్, బౌండరీతో జట్టుకు విజయాన్ని అందించాడు.

# శివమెత్తిన రోహిత్

## 41బంతుల్లో 92పరుగులు



ఆస్ట్రేలియాతో సూపర్-8మ్యాచ్

సెయింట్ లూసియా: టి20 ప్రపంచకప్‌లో సూపర్-8లో టీమిండియా అత్యధిక స్కోర్‌ను నమోదు చేసింది. ఆస్ట్రేలియాతో సోమవారం జరిగిన సూపర్-8 చివరి లీగ్ మ్యాచ్‌లో కెప్టెన్ రోహిత్ శర్మ(92బీ 41బంతుల్లో 7ఫోర్లు, 8సిక్సర్లు) వీర విహారం చేయడంతో భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 5వికెట్ల నష్టానికి 205పరుగుల భారీస్కోర్‌ను నమోదు చేసింది. ఆరంభం నుంచే రోహిత్ శర్మ చెలరేగిపోయాడు. వరుస ఫోర్లు, సిక్సర్లతో ఆస్ట్రేలియా బౌలర్లకు చుక్కలు చూపించాడు. బంతిపడితే చాలు బౌండరీ అవతలికే అన్నట్లుగా ఆడాడు. కేవలం 19బంతుల్లో అర్ధశతకం పూర్తి చేసుకున్న రోహిత్ శతకం చేసేలా కనిపించాడు. కానీ, 92 పరుగుల వద్ద మిచెల్ స్టార్క్ బౌలింగ్‌లో బౌల్ట్ అయి పెవిలియన్‌కు చేరాడు. ఇక అంతర్జాతీయ టి20ల్లో 200సిక్సర్లు పూర్తి చేసిన తొలి ఆటగాడిగా రికార్డు పుటల్లోకెక్కాడు. మరో ఓపెనర్ విరాట్ కోహ్లీ(0) పేలవ ఫామ్‌తో నిరాశపరుస్తున్నాడు. రెండో ఓవర్లోనే హేజిల్‌వుడ్ బౌలింగ్‌లో షాట్‌కు ప్రయత్నించి టిమ్ డేవిడ్‌కు క్యాచ్ ఇచ్చి పెవిలియన్‌కు చేరాడు. తొలి డౌన్‌లో వచ్చిన రిషభ్‌పంత్ (15)కూడా తక్కువ స్కోరుకే వెనుదిరిగాడు. అయితే సూర్యకుమార్ యాదవ్ (31బీ 16బంతుల్లో 3ఫోర్లు, 2సిక్సర్లు) మెరుపులు మెరిపించాడు. దూకుడుగా ఆడుతున్న సూర్యకుమార్ జట్టు స్కోరు 159 పరుగుల వద్ద వేడ్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన శివం దుబే (28బీ 22బంతుల్లో 2ఫోర్లు, సిక్సర్), హార్దిక్ పాండ్య (27నాటౌట్‌బీ 17బంతుల్లో ఫోర్, 2సిక్సర్లు), జడేజా (9నాటౌట్‌బీ 5బంతుల్లో ఓ సిక్సర్) జోరుగా పరుగులు రాబట్టడంతో భారత్ భారీ స్కోరే చేసింది. ఆస్ట్రేలియా బౌలర్లలో హేజిల్‌వుడ్(1/14) పొదుపుగా బౌలింగ్ చేయగా.. మిచెల్ స్టార్క్, స్టొయినిస్‌కు రెండేసి వికెట్లు దక్కాయి.

స్కోర్‌బోర్డు : ఇండియా ఇన్నింగ్స్: రోహిత్ శర్మ (బి)స్టార్క్ 92, కోహ్లి (సి)టిమ్ డేవిడ్ (బి)హేజిల్‌వుడ్ 0, పంత్ (సి)హేజిల్‌వుడ్ (బి)స్టొయినీస్ 15, సూర్యకుమార్ యాదవ్ (సి)వేడ్ (బి)స్టార్క్ 31, దూబే (సి)వార్నర్ (బి)స్టొయినీస్ 28, హార్దిక్ పాండ్యా (నాటౌట్) 27, జడేజా (నాటౌట్) 9, అదనం 3. (20ఓవర్లలో 5వికెట్ల నష్టానికి) 205పరుగులు.

వికెట్ల పతనం: 1/6, 2/93, 3/127, 4/194

బౌలింగ్: స్టార్క్ 4-0-45-2, హేజిల్‌వుడ్ 4-0-14-1, కమిన్స్ 4-0-48-0, జంపా 4-0-41-0, స్టొయినీస్ 4-0-56-2.

విశ్వం వాయిస్ తెలుగు దినపత్రికలో వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...

- భక్తి వాయిస్
- బిజినెస్ వాయిస్
- సినీ వాయిస్
- క్రైం వాయిస్
- హెల్త్ వాయిస్
- కిసాన్ వాయిస్
- విద్యా వాయిస్
- సక్సెస్ వాయిస్
- వనిత వాయిస్
- కిడ్స్ వాయిస్
- తీర్పు వాయిస్

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com